ప్రజాశక్తి
శనివారం 6 జులై 2024 8 పేజీలు
ప్రకాశం బాపట్ల

మాట్లాడుతున్న జాతీయ కమిషన్ సభ్యులు డాక్టర్ పిపి వావా

సఫాయి కర్మచారీల అభివృద్ధికి కృషి

- కోవిడ్‌లో చనిపోయిన వారికి నష్టపరిహారం
- జాతీయ కమిషన్ సభ్యులు డాక్టర్ పిపి వావా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రంలో సఫాయి కర్మచారీల అభివృద్ధికి కృషి చేస్తామని సఫాయి కర్మచారీల జాతీయ కమిషన్ సభ్యులు, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పిపి వావా పేర్కొన్నారు. మాన్యువల్ స్కావెజింగ్ ఉపాధి నిషేధించటం, వారి పునరావాస చట్టం-2013 అమలును సమీక్షించటం, సఫాయి కర్మచారీల సామాజిక, ఆర్థిక, విద్యా స్థితిగతులను అధ్యయనం చేయటానికి ఆయన గురువారం ఒంగోలు వచ్చారు. జాతీయ కమిషన్ సభ్యులు డాక్టర్ పిపి వావాను కలెక్టర్ తమీమ్ అన్సారియా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ప్రకాశం భవనంలో వివిధ శాఖల అధికారులతో డాక్టర్ పిపి వావా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న సఫాయి కర్మచారీల సామాజిక, ఆర్థిక, విద్యా స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. వారికి ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని ఆయన కోరారు. కోవిడ్ సమయంలో మరణించిన సఫాయి కర్మచారీలకు కోటి రూపాయల పారితోషికం అందజేయనున్నట్లు తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టి సఫాయి కర్మచారీలు, మాన్యువల్ స్కావెంజర్స్‌కు ఇచ్చే పథకాలు, పారితోషకాలను లీడ్ బ్యాంక్ మేనేజర్‌ను అడిగి తెలుసుకున్నారు. సఫాయి కర్మచారీల సామాజిక, ఆర్థిక, విద్య సంబంధ విషయాలలో అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ▶ 2లో

ఎంపిడిఒ కార్యాలయం వద్ద
తీవ్ర ఉద్రిక్తత

బూచేపల్లి కారును అడ్డుకున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు

- సమావేశానికి వెళ్లకుండా జడ్పీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యేను అడ్డుకున్న తెలుగుదేశం కార్యకర్తలు
- దొనకొండలో హైడ్రామా..
- గేటు వద్దే ఆపి 'గో బ్యాక్' అంటూ నినాదాలు
- పోలీసుల సాయంతో ఆఫీసులోకి వెళ్లిన చైర్‌పర్సన్, ఎమ్మెల్యే బూచేపల్లి..

ప్రజాశక్తి-దొనకొండ

దర్శి నియోజకవర్గంలో రాజకీయంగా రాజుకుంటోంది. రాష్ట్రంలో తెలుగుదేశం అధికారంలోకి రావడం.. దర్శిలో వైసిపి నుంచి ఎమ్మెల్యేగా బూచేపల్లి గెలవడం అక్కడ రాజకీయంగా వేడిని పెంచాయి. రెండు పార్టీల నడుమ రాజకీయ రగడలకు దారితీస్తున్నాయి. ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న ఉత్కంఠ కూడా కొనసాగుతోంది. తాజాగా దొనకొండలో శుక్రవారం నాడు ఎంపిడిఓ కార్యాలయం వద్ద అనూహ్య పరిణామాలు చోటు చేసుకోవడంతో గంట పాటు తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. రాజకీయ హైడ్రామా నడిచింది. దొనకొండ మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి హాజరవుతున్న జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే శివ ప్రసాద్‌రెడ్డిని ఎంపిడిఒ కార్యాలయం గేటు వద్ద తెలుగుదేశం నేతలు, కార్యకర్తలు ▶ 2లో

కార్యాలయంలోకి బూచేపల్లిని తీసుకెళుతున్న పోలీసులు

జిల్లా ప్రజలకు
సురక్షిత తాగునీరివ్వాలి

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లా ప్రజలకు సురక్షిత తాగునీరు సరఫరా చేయాలని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. బాపట్ల జిల్లాలో 960 నివాస ప్రాంతాలు ఉండగా అందులో 3 లక్షలా 64 వేలా 788 గహాలలో ప్రజలు జీవనం సాగిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 184 మంచినీటి ట్యాంకులు ఉండగా నీటిమట్టం దిగువకు చేరుతోందన్నారు. కష్ణ, పశ్చిమ డెల్టా నుంచి నీటి విడుదలకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. పట్టణ ప్రాంతాలలో ట్యాంకుల నుంచి సరఫరా చేసే తాగునీరు శుద్ధీకరించాలన్నారు. పంచాయతీల కింద 462 నీటి పథకాలు, జిల్లాపరిషత్ కింద 31 పథకాలు, సి పి డబ్ల్యు ఎస్ పథకాలు మరో 25 ఉన్నాయన్నారు. వాటితో పాటు మరో 5,083 చేతిపంపులు ప్రజలకు అందుబాటులో ఉన్నాయన్నారు. వర్షాకాల సీజన్లో అంటువ్యాధులు ప్రబలకుండా సురక్షిత నీటిని సరఫరా చేయాలన్నారు. నీటి కాలువలలో తూటికాడ, పూడికతీత పనులు వేగంగా చేపట్టాలని సూచించారు. రూ.7.69 కోట్లతో 45 పనులు చేయడానికి అధికారికంగా ఆమోదం లభించిందన్నారు. ఈ నెల ఆగస్టు 31వ తేదీ వరకు డయేరియా నివారణపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకట మురళి చెప్పారు. 51 ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, 8 సామాజిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, 12 అర్బన్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు,477 సచివాలయాలలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండగా ప్రజలకు మంచి వైద్యం అందాలన్నారు. జిల్లాలో 111 మంది వైద్యాధికారులు ఉండగా సిబ్బంది మంచి సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయానికి అవసరమైన విత్తనాలు, ఎరువులు సిద్ధం చేసుకోవాలన్నారు. రైతులకు కొరత లేకుండా చూడాలన్నారు. పంచాయితీలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పంచాయతీలపై పర్యవేక్షణ చేయాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్ వెంకటమురళిని కలిసిన ఎస్పీ వకుల్‌జిందాల్

కలెక్టర్‌ని కలిసిన ఎస్పీ

బాపట్ల జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్‌గా బాధ్యతలు స్వీకరించిన జె.వెంకటమురళిని ఎస్పీ వకుల్‌జిందాల్ కలెక్టర్ బంగళాలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పూలమొక్కను అందజేసి.. శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లాలోని పరిస్థితుల గురించి, శాంతిభద్రతలకు సంబంధించిన అంశాల గురించి ఇద్దరూ కూలంకషంగా చర్చించుకున్నారు.

అవినీతి ఆరోపణల నేపథ్యంలో
వైపాలెం ఎస్ఐ సస్పెన్షన్

8లో ▶

ఒకే మండలంలో..ఒకే రోజు..
ముగ్గురు యువకులు ఆత్మహత్య

ముండ్లమూరు మండలంలో వేర్వేరు ఘటనలు

ప్రజాశక్తి-ముండ్లమూరు

ముండ్లమూరు మండలంలోనే వేర్వేరు చోట్ల ముగ్గురు యువకులు మృతిచెందిన ఘటన నాయుడుపాలెం, పసుపుగల్లు, సింగన పాలెం గ్రామాలలో శుక్రవారం జరిగింది.

మండలంలోని నాయుడుపాలెం గ్రామానికి చెందిన బద్రి శ్రీకాంత్‌రెడ్డి(34) ఎలుకల మందు తిని మతిచెందాడు. ఇటీవల కొంత కాలంగా ఆరోగ్యం సరిగా లేనందున హాస్పిటల్‌లో చికిత్స పొంది తిరిగి ఇంటికి వచ్చాడు. నాలుగు రోజుల క్రితం పోలవరం సమీపంలోని ఒక రేకుల షెడ్డులో ఎలుకల ముందు తిని అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. బాధితుడు ఒంగోలు ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మతిచెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు.

- పసుపుగల్లు గ్రామానికి చెందిన నల్లదిమ్మె వెంకటేశ్వరరెడ్డి(47) మతిస్థిమితం లేక గురువారం సాయంత్రం చిన్నఉల్లగల్లు సమీపంలో పురుగుమందు సేవించి మృతి చెందాడు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు.

- సింగనపాలెంకి చెందిన రజక బజారుకు చెందిన పి.బ్రహ్మనాయుడు(35) పల్నాడు జిల్లా, నూజెండ్ల మండలం, కొండల రాయుని పాలెం గ్రామం అత్తగారింటికి వెళుతున్నానని చెప్పి.. గ్రామ సమీపంలోని పొలాల్లో చెట్టుకు ఉరివేసుకొని చనిపోయాడు. మృతికి కారణం కుటుంబకలహాలేనని బంధువులు చెప్పారు.

ఈ మూడు కేసులనూ ముండ్లమూరు ఎస్సై వి.ఆంజనేయులు, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మతదేహాలను పోస్టుమార్టం అనంతరం వారి బంధువులకు అప్పగించారు.

సఫాయి చర్మకారీల అభివృద్ధికి కృషి

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ మాన్యువల్ స్కావెజింగ్ ఉపాధి నిషేధించటం, వారి పునరావాస చట్టం-2013ను అమలు చేయటానికి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. సమావేశంలో పాల్గొన్న జాతీయ కమిషన్ సభ్యులు డాక్టర్ పి వావా, అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు మిట్నసల బెంజిమెన్ మాట్లాడుతూ సఫాయి కర్మచారీలకు ఈఎస్ఐ హాస్పిటల్స్‌పై అవగాహన కల్పించాలని సూచించారు. మున్సిపాలిటీలో పనిచేసే సఫాయి కర్మచారీలకు నియమ నిబంధనలతో కూడిన నియామక పత్రాలు ఇవ్వాలన్నారు. ఒంగోలు రిమ్స్‌లో పనిచేసే వర్కర్లకు డ్రెస్సింగ్ రూమ్ ఏర్పాటు చేయాలని, తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలన్నారు. రిమ్స్‌లో గుర్తించలేని శవాలను సఫాయి కర్మచారీలతో మోయిస్తున్నారని జాతీయ కమిషన్ సభ్యులు దృష్టికి తెచ్చారు. జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు మందా కిషోర్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో రెండు అట్రాసిటీ కేసులు నమోదయ్యాయని, వాటికి ఇంత వరకు పరిహారం చెల్లించలేదన్నారు. కొన్ని ప్రాంతాలలో వర్కర్లపై లైంగిక వేధింపులు జరుగుతున్నాయని, వాటి నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో ఏఎస్‌పి కె.నాగేశ్వరరావు, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, ఇన్‌ఛార్జి డిఆర్‌ఒ విశ్వేశ్వరరావు, ఒంగోలు, కనిగిరి ఆర్డీవో జివి సుబ్బారెడ్డి జాన్ ఇర్విన్, డిపిఒ ఉషారాణి, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జస్వంతరావు, పిడిసిసి బ్యాంకు సిఇఒ కోటిరెడ్డి, డిఇఒ సుభద్ర, డిఎంహెచ్‌ఒ డాక్టర్ సురేష్‌కుమార్, సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మా నాయక్, ఎస్‌సి కార్పొరేషన్ ఈడీ అర్జున్‌నాయక్, లీడ్ బ్యాంక్ మేనేజర్, మున్సిపాలిటీల కమిషనర్లు, నగర పంచాయతీల కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రిమ్స్‌లో ఆకస్మిక తనిఖీ

అనంతరం జాతీయ కమిషన్ సభ్యులు రిమ్స్ హాస్పిటల్‌లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ పనిచేస్తున్న సఫాయి కర్మచారీలను కలుసుకొని వారి ఉద్యోగ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సఫాయి కర్మచారీలకు థర్డ్ పార్టీ నుంచి తక్కువ జీతాలు ఇస్తున్నారని, తాగునీరు, బాత్రూమ్ సమస్యలు పరిష్కరించాలని రిమ్స్ ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ డాక్టర్ బాలాజీనాయక్‌ను ఆదేశించారు.

ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

డెంగీ పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ర్యాలీ

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం మూలగుంటపాడులోని శ్రీవివేకానంద హైస్కూల్ వద్ద నుంచి ఆరోగ్య పర్యవేక్షకులు సయ్యద్ మసూద్ అలీ ఆధ్వర్యంలో ఏఎన్ఎంలు, ఆశాలు విద్యార్థులతో డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం గురించి శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. చడం జరిగింది. దోమ పుట్టకూడదు- కుట్టకూడదు అనే నినాదంతో మూలగుంటపాడు వీధులందు ర్యాలీ నిర్వహించారు. డెంగు వ్యాధి ఇడిస్ దోమల వ్యాపిస్తుందని, నీరు నిల్వ ఉన్న ట్యాంకులు, టైర్లు, నీరు నిలువైన పూల కుండీలు, సంపులలో దోమ అభివద్ధి చెంది డెంగ్యూ వ్యాధిని కలుగజేస్తుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డేగా భావించి పాత్రలను శుభ్రం చేసుకోవాలని సూచించారు. డెంగ్యూ వ్యాధి లక్షణాలు ఆకస్మిక అధిక జ్వరం, తీవ్రమైన తలనొప్పి, అలసట వికారము, వాంతులు సంభవిస్తాయన్నారు. పై లక్షణాలు ఉన్నవారు వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రకాన్ని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి భాస్కర్, హెల్త్ అసిస్టెంట్ టి.శ్రీనివాసులు, ఏఎన్ఎం రాధిక, ఆదిలక్ష్మి, రాజేశ్వరి, వివేకానంద హైస్కూల్ ప్రిన్సిపాల్ కె.మాలాద్రి, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపిడిఒ కార్యాలయం వద్ద తీవ్ర ఉద్రిక్తత

(మొదటిపేజీ తరువాయి)

అడ్డుకున్నారు. గేటును మూసేసి 'గోబ్యాక్' అంటూ నినాదాలు చేశారు. 'మీకేం పని ఇక్కడ..' అంటూ లోపలికి రావడానికి వీల్లేదంటూ నినాదాలు చేశారు. గేటు లోపల తెలుగుదేశం నేతలు నిండిపోయారు. చైర్‌పర్సన్ లోపలికి వచ్చే సమయంలో గేట్లు మూసేశారు. దీంతో గేటు బయట చైర్‌పర్సన్‌తో పాటు ఎమ్మెల్యే కూడా కారులోనే ఉండిపోయారు. వైసిపి కార్యకర్తలూ పెద్దఎత్తున అక్కడకు చేరుకున్నారు. బూచేపల్లికి మద్దతుగా నినాదాలు చేశారు. ఇరువైపులా మోహరించారు. దీంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. చట్టప్రకారం మండలపరిషత్ సమావేశానికి వెళ్లాల్సిందేనని బూచేపల్లి అక్కడే ఉండిపోయారు. జడ్పీ నిధుల్లో అక్రమాలు జరిగాయని, బిల్లులు రాలేదని.. ఇలా అనేక రకాలుగా ఆరోపణలు చేస్తూ తెలుగుదేశం కార్యకర్తలు నినాదాలు చేశారు. పోలీసులూ రంగ ప్రవేశం చేశారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చే యత్నం చేశారు. గంట సేపు ఇలాగే రాజకీయ హైడ్రామా నడిచింది. ఇరు వర్గాల మధ్య ఏం జరుగుతుందోనన్న ఆందోళన కూడా పెరిగింది. ఇక్కడ ఓడిపోయిన గొట్టిపాటి లక్ష్మి, ఆమె భర్త డాక్టర్ లలిత్‌కుమార్ ఆదేశాల మేరకే ఎంపిడిఒ కార్యాలయంలోకి బూచేపల్లిని వెళ్లకుండా అడ్డుకున్నారనే చర్చ సాగుతోంది. ఇరుపార్టీల నినాదాలతో ఆ ప్రాంతం ఉద్రిక్తతగా మారింది. గంటసేపు తర్వాత పోలీసులు తెలుగుదేశం కార్యకర్తలకు సర్దిచెప్పారు. గేట్లు తీయించి చైర్‌పర్సన్ వెంకాయమ్మను, ఎమ్మెల్యే శివప్రసాద్‌రెడ్డిని లోపలకు తీసుకుపోయారు. సమావేశంలోకి వెళ్లాక అక్కడ రిజిస్టర్‌లో సంతకాలు చేశాక బయటకు వచ్చారు. ఎంపీపీని కలిసి ధైర్యంగా ఉండాలని సూచించారు. పోలీసులు కూడా బూచేపల్లికి సర్ది చెప్పి బయటకు పంపారు. జడ్పీ ఛైర్‌పర్సన్‌గా ఉన్న తననే ఎంపిడిఒ ఆఫీసులోకి పోకుండా అడ్డుకోవడం అప్రజాస్వామికమని బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. నియోజకవర్గంలో తనను అడ్డుకోవడం దారుణమని ఎమ్మెల్యే శివప్రసాద్‌రెడ్డి దుయ్యబట్టారు. మరోవైపు తాళ్లూరు మండలంలోనూ ఎంపీపీ వైసిపి నుంచి తెలుగుదేశంలో చేరారు. ఇక్కడా శుక్రవారం నాడే సమావేశం పెట్టారు. సమావేశానికి ఎమ్మెల్యేతో పాటు ఛైర్‌పర్సన్ వెంకాయమ్మ కూడా వెళ్లారు. ఇక్కడ కూడా ఏదో జరుగుతుందని భావించినా ఇరువర్గాలూ సంయమనం పాటించడంతో సమావేశం ప్రశాంతంగానే సాగిందని చెబుతున్నారు.

దావాసమను

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.104/2022

బిట్వీన్ :

జాగర్లమూడి వెంకటేశ్వర్లు .... వాది

V/s

మాగులూరి పృథ్వీ కృష్ణ వగైరాలు ..... ప్రతివాదులు

To

D2) కంచర్ల స్వాతి
D/o మాగులూరి శ్రీనివాసరావు
W/o రవితేజ R/o కారంచేడు గ్రామం,
బాపట్ల జిల్లా

అను మీకు అనేక సార్లు ఈ దావా సమన్లు మీ అడ్రస్‌కు పంపిననూ చేరక తిరిగి వచ్చుచున్నందున ఈ పత్రిక ద్వారా తెలియజేయునది ఏమనగా పై నంబరు ప్రోనోటు దావాలో మీకు ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో పై కోర్టులో వాయిదా ది.10-07-2024 న ఉదయం 10: 30 లకు మీరు స్వయంగా గాని మీ వకీలుద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు లేనిచో శ్రీకోర్టువారు మీ పరోక్షమున తీర్మానించెదరు.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా తేదీ :- 10-07-2024

పర్చూరు

తేదీ: 03-07-2024

ఇట్లు
యార్లగడ్డ వెంకటేశ్వరరావు
అడ్వకేట్, పర్చూరు
సెల్: 9985534996

U/OR 38 rule 5of CPC నోటీసు

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. 214/2022

in

O.S.104/2022

బిట్వీన్:

జాగర్లమూడి వెంకటేశ్వర్లు .... పిటిషనర్

V/s

మాగులూరి పృథ్వీ కృష్ణ వగైరాలు..... రెస్పాండెంట్స్

To

R2) కంచర్ల స్వాతి
D/o మాగులూరి శ్రీనివాసరావు W/o రవితేజ
R/o కారంచేడు గ్రామం, బాపట్ల జిల్లా.

అను మీకు పై నంబరు దావాలోని I.A. 214/2022 లో మీ అడ్రస్ కు అనేకసార్లు నోటీసులు పంపినను చేరక తిరిగి వచ్చుచున్నందున పై అటాచ్మెంట్ పిటిషన్‌లో మీకు ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో పైకోర్టులో వాయిదా ది:10-07-2024 న ఉదయం : 10.30 గం.లకు మీరు స్వయంగా గాని మీ వకీలు ద్వారా గాని హాజరై మి అక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో శ్రీకోర్టువారు మీ పరోక్షమున తీర్మానించెదరు .

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా : 10-07-2024

పర్చూరు

తేదీ : 03-07-2024

ఇట్లు
యార్లగడ్డ వెంకటేశ్వరరావు
అడ్వకేట్, పర్చూరు.
సెల్: 9985534996

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, అద్దంకి

I.A NO : 70/2023

IN

F.D.I.A NO : 49/2017

IN

O.S NO : 83/2015

బిట్వీన్:

యనుముల రేణుక ......పిటిషనర్/ వాది

మరియు

1) గుంజి వెంకాయమ్మ అండ్ ఇద్దరు ......రెస్పాండెంట్స్ /ప్రతివాదులు

To

కుంచాల కొండమ్మ భర్త యానాది, చిలకపాడు గ్రామం, బట్ల మాచవరం పోస్ట్, సంతనూతలపాడు మండలం, ప్రకాశం జిల్లా.

పై నంబర్ పిటిషన్ లో పై కోర్టు వారు మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకోకుండా ఇబ్బంది కలుగ చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా పైన తెలిపిన పిటిషన్ నోటీసులు తమకు జారీ అగునట్లుగా పై కోర్టు వారు ఉత్తర్వులు దయ చేసినారు. మీకు ఏమైనా అభ్యంతరంలో ఉన్న యెడల పై కోర్టులో తేది 05-08-2024న ఉదయం 10.30 గంటలకు మీరు గాని, మీతరఫు వకీలు గాని హాజరై తెలుపుకొనవలెయును.లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలుసుకొనేది.

వాయిదా తేది : 05.8.2024

అద్దంకి ఇట్లు
తేది : 05-07-2024 **నాదెండ్ల హరిబాబు**
అద్దంకి **పిటిషనర్ /వాది**
తరపు న్యాయవాది,
సెల్ : 9441521613

జనరల్ నోటీస్ ప్రకటన

మహారాజశ్రీ రేపల్లె సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో.

S.O.P 2/24

ఆలపాటి పద్మజ.
ఆలపాటి మణి సంపత్.
ఆలపాటి మణిదీప్.
రావూరి వైష్ణవి ....పిటిషనర్లు

మరియు

నిల్ ...రెస్పాండెంట్లు.

నోటీసు ప్రకటన

పై నెంబరు పిటిషనులు యావన మందికి తెలియజేయునది ఏమనగా ఆలపాటి వెంకటరమణ S/o ఈశ్వరుడు, గారి వద్ద సగ్గుల నీరజ W/o వెంకటేశ్వరరావు గారు ది. 8-11-2019 న రూ 1,40,000/- లు ది. 9-11-2019న రూ. 1,40, 000/- లు 12-11-2019న రూ.1,70,000/- లు అప్పుగా తీసుకొని పై తేదీలలో ప్రాంసరీ నోట్లు రాయించి ఇచ్చి ఉన్నారు. అనంతరం ఆలపాటి వెంకట రమణ గారు ది.17-11-2020 నా ఇన్ టి స్టేట్ గా మరణించి ఉన్నారు. వారి మరణానంతరం వారి వారసులు అయిన పైన తెలిపిన పిటిషనర్లు పైన పొందుపరిచిన ప్రాంసరీ నోట్లు బాకీలు పిటిషనర్లు కు చెల్లించవలెనని, రేపల్లె ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో సగ్గుల నీరజపై O.S No.113/2022 నెంబరు దావా దాఖలు చేసి ఉన్నారు. సదరు ధావాలు ఆలపాటి వెంకటరమణ గారికి పై పిటిషనర్లు వారసులమని పై వారి కోర్టులో Suession sertificate పొందుటకు పై నెంబరు పిటీషన్ దాఖలు చేయటమైనది. గాన పైన తెలిపిన విషయములపై ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల ది.22-8-2024 న ఉదయం గం 10:30 నిమిషాలకు పై తెలిపిన కోర్టులో మీరు స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని, హాజరు కాబడి అభ్యంతరములు తెలుపుకొన వలసినదిగా, యావన మందికి ప్రకటన ద్వారా తెలియపరచటమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా : 22- 8- 2024

A.మల్లేశ్వరి
పిటిషనర్ల తరపు న్యాయవాది
రేపల్లె.

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. 8/2023

O.S. 173/2018

వడ్లమూడి రామమోహనరావు వగైరా ...DHRs

వర్సెస్

ఈడుపుగంటి సత్యనారాయణ వగైరా ... JDRs

To

JDR-3, ఈడుపుగంటి శ్రీనివాసరావు,
S/o. లేటు సత్యనారాయణ, ఆటోనగర్, దరిశి గ్రామం, దరిశి మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు **DHRs** అమలు ధరఖాస్తు పరిహారం కోరి పై నెంబరు అములు ధరఖాస్తు దాఖలు చేసి ఉన్నారు. కావున మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యడల పై కోర్టువారి ఎదుట **తే.25-07-2024 ది ఉదయం గం॥10.30 ని॥** హాజరై తెలుపుకొనవలెను. లేనియడల మీకు పరోక్షమున తీర్మానం చేయబడును.

వాయిదా తేది : 25-07-2024

ఇట్లు:**వడ్డమాని శ్రీనివాసశాస్త్రి,** B.L.,
దరిశి అడ్వకేట్, దరిశి, ప్రకాశం జిల్లా.
తేది : 05-07-2024 సెల్: 9440109385

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

A.S. No: 59/2023

కల్లూరి వెంకట రమణ ... అప్పీలెంట్

వర్సెస్

కల్లూరి ఆనంద లక్ష్మి వగైరా ... రెస్పాండెంట్స్

To

R5, కల్లూరి సుందమ్మ
W/o. చినగురవయ్య,
R6, కల్లూరి యోగేశ్వరి,
W/o. ఆంజనేయులు,
R7, కల్లూరి నాగబాబు,
S/o. ఆంజనేయులు,
R8, కల్లూరి నరేష్‌బాబు,
S/o. ఆంజనేయులు,
R5 to R8 R/o. D.No.3-34, నడిగడ్డ (గ్రామం), త్రిపురాంతకం (మం), ప్రకాశం జిల్లా.
R11, వుద్దడం మల్లేశ్వరి, W/o. శ్రీనివాసులు, **C/o. మల్లేశ్వరి లేడీస్ టైలర్స్,** ఎన్.ఎస్ ప్లాజా ఎదురు, మెయిన్ రోడ్, మార్కాపురం, ప్రకాశం జిల్లా.
R13, గందల్ల వెంకట లక్ష్మమ్మ W/o. కోటేశ్వరరావు, జంగంగుంట్ల (వి), కంభం (మం), ప్రకాశం జిల్లా.

పై నెంబరు అప్పీలెంట్ అపీల్ దావా పరిహారం కోరి అపీల్ దావా దాఖలు చేసి ఉన్నాడు. కావున మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యడల **తే.01-08-2024 ది ఉదయం గం॥10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనవలెను. లేనియడల మీకు పరోక్షమున తీర్మానం చేయబడును.

వాయిదా తేది : 01-08-2024

ఇట్లు:**వడ్డమాని శ్రీనివాసశాస్త్రి,** B.L.,
దరిశి అడ్వకేట్, దరిశి, ప్రకాశం జిల్లా.
తేది : 05-07-2024 సెల్: 9440109385

BEFORE THE HONOURABLE DEBT RECOVERY TRIBUNAL VISAKHAPATNAM
 # 31-31-21, Ground & 1st Floor, Sri Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020, Andhra Pradesh.

O.A. No. 563/2024

Paper Publication of Summons under subsection (4) of Section 19 of Act r/w sub-rule (2A) of rule 5 of Debt Recovery Tribunal (Procedure) Rules.

Between:
Canara Bank, Ongole ...Applicant Bank
And
M/s. Dhileep Enterprises and two others ...Defendants

NOTICE TO

1. **M/s. Dhileep Enterprises,** Prop. Sri. O Nagendra Kumar Yadav, D.No.35-3-69/71, 4th Lane, Bhagyanagar, Ongole (town), Prakasam Dist.-524002.
2. **Sri. Onteru Nagendra Kumar Yadav, S/o. Sri. Onteru Ramakrishnaiah,** 27-4-335, Flat No. 402, Leela Palace Apartment, Ramji Nagar, Near Children's Park, Visaviletipadu, Nellore-524002.
3. **Sri. Chevuru Venkata Rami Reddy, S/o. Venkata Reddy,** 18/1, Krishna Sai Mandir, Chinnapadugupadu, Kovuru, Nellore-524137.

PAPER PUBLICATION OF SUMMONS

WHEREAS, OA No. 563/2024 was listed before Honorable Presiding officer/ Registrar on 31-07-2024.

WHEREAS this Honorable Tribunal is pleased to issue summons/notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.24,07,321/-** (application along with copies of documents etc., annexed). In accordance with **sub section (4) of section 19** of the Act, you, the defendants are directed as under:-

(i) To show cause within 30 days on the service of summons as to why the relief prayed for should not be granted.
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application.
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment properties.
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of business any of the assets over which the security interest is created and/ or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal.
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institution holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before the Presiding Officer/Registrar on **31-07-2024** at 10:30 A.M. failing which the application shall be heard and decided in your absence.

Given under my hand and seal of this Tribunal on this 02nd day of July, 2024.

Signature of the officer
Authorised to issue Summons

ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

నాగులుప్పలపాడు మండలంలోని మద్దిరాల పాడు రైతు సేవా కేంద్రంలో జిల్లా వనరుల కేంద్రం ఆణ్వర్యంలో శుక్రవారం ప్రకృతి వ్యవసాయం, భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగంపై రైతులకు ఆత్మ- 2024-25 ఓరియెంటెడ్ యాక్టివిటీ కింద శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ జిల్లా వనరుల కేంద్రం అధికారి కె అన్నపూర్ణ మాట్లాడుతూ రైతులు ఎరువులు, పురుగు మందులు విచక్షణ రహితంగా వాడడం వలన నేల, గాలి, నీటి కాలుష్యంతో పాటు సాగు ఖర్చులు పెరిగి రైతు కు నికర ఆదాయం తగ్గిపోయిందని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులపై రైతులు అవగాహన పెంచుకొని రసాయనిక ఎరువులు, పురుగు మందుల వాడకం తగ్గించాలన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పేదలకు చెందాల్సిన రేషన్ బియ్యం అక్రమంగా తరలించి సొమ్ము చేసుకునేందుకు ఒకచోట భద్రంగా దాచిన విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు శుక్రవారం మెరుపుదాడి చేసి వాటిని స్వాధీనం చేసుకున్నారు. యర్రగొండపాలెం మండలంలోని అయ్యంబొట్లపల్లి గ్రామంలో రేషన్ బియ్యం వ్యాపారం చేసే నారు బాల వెంకటరెడ్డి అనే వ్యక్తి గ్రామ సమీపంలోని పొలాలలో గల ఓ రేకుల షెడ్డులో అక్రమంగా 121 క్వింటాల రేషన్ బియ్యాన్ని నిలువ చేశారు. ఈ విషయాన్ని గ్రామస్తులు కొందరు రెవెన్యూ అధికారులకు చేరవేశారు. దీంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ జితేంద్ర కుమార్, యర్రగొండపాలెం ఉప తహశీల్దారు ఉప్పలపాటి విజయభాస్కర్ మెరుపుదాడి చేసిన అక్రమంగా నిలువ చేసిన 121 క్వింటాల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. నారు బాల వెంకటరెడ్డి అను వ్యక్తిపై కేసు నమోదు చేశారు. బియ్యాన్ని త్రిపురాంతకం మండలంలోని ప్రభుత్వ రేషన్ గోడౌన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో రాంబాబు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టుకున్న అధికారులు

లారీ దగ్ధం..

రూ.రెండు లక్షల ఆస్తి నష్టం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాలలో శుక్రవారం ఓ లారీ నిలువునా దగ్ధమైంది. రూ.2 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లింది. పెద్దదోర్నాలకు చెందిన షేక్ శిలార్ సాహెబ్ తన లారీని మరమ్మతుల నిమిత్తం సమీపంలోని భారత్ పెట్రోల్ బంకు దగ్గర గల వెల్డింగ్ షాపులో రిపేరు చేయించాడు. వెల్డింగ్ చేసే సమయంలో నిప్పుతో కూడిన వెల్డింగ్ రవ్వలు లారీలో పడ్డాయి. అవి చూసుకోకుండా లారీ యజమాని ఇంటికి వెళ్లాడు. అయితే నిప్పు రవ్వ కాస్తా రాజుకొని మంటగా వ్యాపించి లారీ దగ్ధమైంది. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది పాండు రంగారావు, ప్రకాష్ మంటలను అదుపులోకి తెచ్చారు. అయినప్పటికీ రూ.2 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లింది.

అధైర్యపడొద్దు..అండగా ఉంటా: దద్దాల

ప్రజాశక్తి-కనిగిరి

కార్యకర్తలు అధైర్య పడవద్దని, అండగా ఉంటానని వైసిపి కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ అన్నారు. శుక్రవారం కనిగిరి లోని వైసీపీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహిం చారు. పార్టీ కార్యకర్తలకు ద్వితీయ శ్రేణి నాయ కులందరూ అండగా నిలవాలని సూచించారు. త్వరలో ప్రతి గ్రామంలో కమిటీలను ఏర్పాటు చేసి పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్దా మని అన్నారు. ఎవరూ అధైర్య పడాల్సిన అవ సరం లేదని, వచ్చే ఎన్నికల్లో వైసిపి తిరిగి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్తకూ తాను అండగా నిలిచి సమ స్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

వైపాలెం ఏరియా వైద్యశాలకు

ఐదు డయాలసిస్ యూనిట్లు మంజూరు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు ఐదు డయాలసిస్ యూనిట్లు మంజూరైనట్లు ఆ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ దేవర యాదిద్య తెలిపారు. శుక్రవారం ఆయన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లా డుతూ డయాలసిస్ యూనిట్లను సిద్ధం చేసినట్లు తెలిపారు. తొందర్లోనే వాటిని ప్రారంభించి రోగులకు అందుబాటులో ఉంచుతామన్నారు. ఇప్పటి దాకా డయా లసిస్ రోగులు మార్కాపురం జిల్లా వైద్య శాలకు వెళ్లి చికిత్సలు చేయించుకుంటు న్నారని చెప్పారు. ఇక నుంచి ఆ రోగులం దరికీ యర్రగొండపాలెంలోనే వైద్య సేవలు అందజేస్తామన్నారు. ఏరియా వైద్యశాలలో 25 మంది స్పెషలిస్టు వైద్యులు ఉన్నారని తెలిపారు. ప్రతిరోజు 600 మంది రోగులు చికిత్సలు పొందుతు న్నట్లు చెప్పారు. నెలలో వివిధ రకాల ఆపరేషన్లు 150 దాకా జరుగుతున్నా యన్నారు. కుటుంబ నియం త్రణ ఆపరేషన్లు వంద దాకా చేస్తున్నట్లు వివరించారు. త్వరలోనే క్రిటికల్ కేర్ యూనిట్‌ను కూడా ప్రారంభించనున్నట్లు చెప్పారు. గతంలో ఈ వైద్యశాల 30 పడకలుగా ఉన్నప్పుడు ఉన్న మంచాలు (బెడ్లు) మాత్రమే ఉన్నాయని తెలిపారు. వంద పడకల ఆసుపత్రిగా ఏర్పాటు చేసినప్పటికీ మంచాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందిగా ఉందన్నారు. 70 దాకా మంచాలు అవసరమన్నారు. దాతలు సహకరించి మంచాలు ఏర్పాటు చేయాలని కోరారు.

మాట్లాడుతున్న డాక్టర్ దేవర యాదిద్య

ప్రభుత్వ పాఠశాల

పారిశుధ్య కార్మికులను సర్దుబాటు చేయాలి

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

రద్దయిన ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను, మధ్యాహ్న భోజన పథకం కార్మికులను ఇతర పాఠశాలకు సర్దుబాటు చేసి ప్రత్యామ్నాయ ఉపాధి చూపించాలని గిద్దలూరు మండల ప్రభుత్వం పాఠశాల కళాశాలల్లో పనిచేసే పారిశుధ్య కార్మికులు కోరారు. శుక్రవారం గిద్దలూరు ప్రజా సంఘాల కార్యాలయంలో ఎస్‌కె సమీరా అధ్యక్షతన మండల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి ఆవులయ్య, మండల కార్యదర్శి బి నరసింహులు మాట్లాడారు. ముండ్లపాడు గ్రామంలో డీఎన్‌టి స్కూలులో తగినంత మంది విద్యార్థులు లేకపోవడంతో ఆ స్కూల్‌ను రద్దు చేసి అందులో పని చేస్తున్న ఉపాధ్యాయులను ఇతర పాఠశాలలకు బదిలీ చేశారు. కానీ అదే పాఠశాలలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను, మధ్యాహ్నం భోజనం పథకం కార్మికులను ముండ్లపాడు హైస్కూల్లో సర్దుబాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 10వ తేదీన జరగనున్న ఆల్ ఇండియా డిమాండ్స్‌డే కార్యక్రమంలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కార్మికులను కోరారు. ఈ సమావేశంలో స్కూల్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు పుష్ప, ఎస్‌కె జహీరా, వై రాధ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

కలెక్టర్‌ను కలిసిన బుజ్జి

ప్రజాశక్తి- సిఎస్ పురంరూరల్

మండలంలోని కోవిలంపాడు సర్పంచ్ షేక్ ఖాదర్ బీ బుజ్జి శుక్రవారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ను కలిశారు. జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆమె కు శుభాకాంక్షలు తెలియజేశారు. పంచాయతీలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించి పంచాయతీ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరినట్లు బుజ్జి తెలిపారు.

మట్టి పరీక్షలు చేయించుకోవాలి

ప్రజాశక్తి-కొండపి

కొండపి మండలంలోని రైతులు తమ పంట పొలాలలో మట్టి పరీక్షలు చేయించుకోవాలని తద్వారా భూమిలో ప్రధాన పోషకాలైన నత్రజని, భాస్వరం, పోటాష్ ఏ మేరకు అందుబాటులో ఉన్నాయో తెలుసుకోవచ్చునని వ్యవసాయ అధికారి విజయ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం మండలంలోని వెన్నూరు గ్రామ పొలాలను సందర్శించి పరీక్షల కోసం మట్టిని సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ మట్టి పరీక్షల వలన సూక్ష్మపోషకాలైన జింక్, ఐరన్, మాంగనీస్ వంటి మూలకాలు లోపాలు ఏమైనా ఉన్నాయా.. చవుడు లక్షణాలు ఉన్నాయా... పిహెచ్ స్థాయిలు ఎలా ఉన్నాయి అని తెలుసుకొని లోపాల సవరణకు ఏమి వాడాలని ఎంత మేరకు ఎరువులు వినియోగించుకోవాలని తెలుసుకోవచ్చు న్నారు. ఎరువులు వినియోగం తగ్గించుకొని అధిక దిగుబడులు సాధించుకోవచ్చునని ఏవో తెలిపారు. దీనికి సంబంధించిన రైతు సేవాల కేంద్రంలోని విఏఏలను సంప్రదించాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో విఏఏ కొండలరావు , రైతులు ఉన్నారు.

గిరిజన అభివృద్ధికి సహకరించాలి

మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

ప్రజాశక్తి-కనిగిరి

గిరిజన అభివృద్ధిలో అధికారులు భాగస్వాములు కావాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. శుక్రవారం కనిగిరి- కందుకూరు రోడ్డులోని అసంపూర్తిగా నిలిచిపోయి ఉన్న గిరిజన గురుకుల పాఠశాల ప్రాంగణాన్ని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పరిశీలించారు. ఈ ప్రాంగణంలో అసంపూర్తిగా నిలిచి పోయిన కట్టడాలను పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ఈ సమస్యను శాసనసభ్యులు డాక్టర ఉగ్ర దృష్టికి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకొని అసంపూర్తిగా ఉన్న కట్టడాల పనులు పూర్తి చేసి గిరిజనుల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ గురుస్వామిరెడ్డి, కౌన్సిలర్ దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సాయం పంపిణీ

ప్రజాశక్తి-దర్శి

దర్శి నియోజకవర్గంలో ఎన్నికల అనంతరం టిడిపి నాయకులు చేసిన దాడిలో గాయపడ్డ పలువురి వైసిపి సాయమందించింది. దర్శి మండలం తూర్పు వీరాయపాలెం గ్రామానికి చెందిన ముప్పరాజు కోటేశ్వరమ్మ, ముప్పరాజు వెంకటేశ్వర్లుకు, దొనకొండ మండలం కొచ్చర్లకోట పంచాయతీకి చెందిన చొప్పరపు బాలస్వామి, సింహపురి లలితకు వైసిపి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కొక్కరికి రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని పంపించారు. ఆ నిధులను శుక్రవారం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో దర్శి మండల పార్టీ అధ్యక్షుడు వెన్నపూస వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ పోశం మధుసూదన్‌రెడ్డి, కురిచేడు జడ్‌పిటిసి నుసుం నాగిరెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన 'పయ్యావుల'

ప్రజాశక్తి-పుల్లలచెరువు

మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును పుల్లలచెరువు మండల టిడిపి కన్వీనర్ పయ్యావుల ప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుల్లలచెరువు మండల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తలకు అండగా ఉండాలని కోరారు.

అత్యధిక ధర రూ.363

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు పొగాకు వేలం కేంద్రంలో శుక్రవారం కిలో పొగాకు అత్యధిక ధర రూ.364 పలికినట్లు వేలం నిర్వహణ అధికారి అట్లూరి శ్రీనివాసరావు తెలిపారు. పొందూరు గ్రామానికి చెందిన రైతులు 1270 బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 1215 బేళ్ల అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 55 బేళ్లను తిరస్కరించారు.

ఘనంగా మాజీ సర్పంచ్ అంకారావు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-సంతనూతలపాడు

సంతనూతలపాడు మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు జన్మదిన వేడుకలు సంతనూతలపాడులోని వారి స్వగృహంలో గురువారం రాత్రి ఘనంగా నిర్వహిం చారు. ఈ వేడుకలను ఆయన అభిమానులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన కేకును మాజీ సర్పంచ్ అంకారావు ఆయన సతీమణి ఉపా ధ్యాయురాలు మేరీ కరుణమ్మలు కేక్ కట్ చేశారు. అభిమానులు టిడిపి, జనసేన తది తర పార్టీల ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ అంకారావును శాలువలతో సత్కరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఉచితంగా బ్యూటీషియన్ శిక్షణ

ప్రజాశక్తి-సంతనూతలపాడు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఎండ్లూరు డొంక వద్ద గల మహిళా ప్రాంగణంలో 3 నెలల పాటు మహిళలకు ఉచితంగా బ్యూటీషియన్ శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి జే రవితేజ యాదవ్ తెలిపారు. కావున 15 నుంచి 45 సంవత్సరాలలోపు వయస్సు గల నిరుద్యోగ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాల కోసం 9963005209 ను సంప్రదించాలని తెలిపారు.

మంత్రి అచ్చెన్నాయుడితో ముత్తుముల

మంత్రి అచ్చెన్నాయుడిని కలిసిన ముత్తుముల

ప్రజాశక్తి-గిద్దలూరు

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును శుక్రవారం అమరావతిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు ఆయనను కలిసి శాలువాతో సన్మానించి పూల బొకేను అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని ఆయన కోరారు. స్పందించిన ఆయన గిద్దలూరు నియోజకవర్గానికి తన సహకారాన్ని అందిస్తానని తెలిపారు.

కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నరేంద్ర వర్మ

కలెక్టర్‌కు నరేంద్రవర్మ శుభాకాంక్షలు

ప్రజాశక్తి - బాపట్ల

నూతన జిల్లా కలెక్టర్ జె వెంకట మురళిని శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్ప గుచ్ఛం అందజేసి కలెక్టర్‌కు నరేంద్రవర్మ శుభాకాంక్షలు తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఇఒ మోజెస్

పిల్లల భవిష్యత్‌కు బంగారు బాట కావాలి

ప్రజాశక్తి - పర్చూరు

విద్యార్థుల భవిష్యత్ బంగారు బాట కావాలని అకడమిక్ మానిటరింగ్ అధికారి మోజెస్ అన్నారు. నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. స్థానిక ఎస్ఎఫ్ఎస్ పాఠశాల్లో జరుగుతున్న ఎడ్యుకేషన్ టూల్స్ శిక్షణను ఆయన సందర్శించారు. సీనియర్ ఉపాధ్యాయులకు మాస్టర్ ట్రైనర్స్ ఇస్తున్న శిక్షణను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పాఠాలు బోధించే సమయంలో ఉపాధ్యాయులు సున్నితత్వాన్ని పాటించాలని కోరారు. ఉపాధ్యాయులు విద్యార్థి దశకు వెళ్ళి బోధన చేస్తే మంచి ఫలితాలు రాబట్టవచ్చని తెలిపారు. విద్యార్థులకు ఎల్లప్పుడూ గుర్తుండి పోయేలా వివిధ రకాల పరికరాలను ఉపయోగించి విద్యాబోధన చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ వెంకట రామయ్య, మాస్టర్ ట్రైనర్లు మల్లికార్జునరావు, నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, గుమ్మా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పాఠశాల్లో తనిఖీ చేస్తున్న డిఇఒ జి వెంకటేశ్వర్లు

పాఠశాలలో డిఇఒ తనిఖీ

ప్రజాశక్తి - యద్దనపూడి

మండల కేంద్రమైన యద్దనపూడి ఉన్నత పాఠశాలను ఇంచార్జి డిఇఒ గల్లా వెంకటేశ్వర్లు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులకు పాఠశాల్లో క్రమ శిక్షణ అలవాటు చేయాలని చెప్పారు. విద్యా సంవత్సరం ప్రారంభం నుండే ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాల అన్నారు. నేను బడికి పోతా, విద్యా ప్రవేశ్ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం దేవేంద్రరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోటరీ అసిస్టెంట్ గవర్నర్‌గా రమేష్

ప్రజాశక్తి - పర్చూరు

రమేష్‌చంద్ర

రోటరీ 3150 జిల్లాలో చీరాల, క్షీపురి చీరాల, పర్చూరు, ఇంకొల్లు, పంగులూరు, వేటపాలెం క్లబ్లకు అసిస్టెంట్ గవర్నర్‌ను నియమించారు. పోలూరు ఉన్నత పాఠశాల్లో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న రమేష్ చంద్ర 2019-20, 2020-21కి రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్‌కు అధ్యక్షులుగా పని చేసి ఉత్తమ అధ్యక్షులుగా, ఉత్తమ క్లబ్గా గుర్తింపు తెచ్చారు. ఆర్‌సిసి నాగులపాలెం స్థాపించి వాకింగ్ ట్రాక్ ఇంకా ఎన్నో సోషల్ సర్వీస్ నిర్వహించారు.

10న కార్మికుల కోరికల దినోత్సవం

ప్రజాశక్తి - బాపట్ల

మాట్లాడుతున్న సిఐటియు కార్యదర్శి మజుందార్

ఈనెల 10న దేశవ్యాప్త కార్మికుల కోరికల దినాన్ని పాటించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ మజుందార్ చెప్పారు. సిఐటియు కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ అధ్యక్షతన వహించారు. సమావేశంలో మజుందార్ మాట్లాడుతూ సిఐటియు అఖిలభారత కమిటీ నిర్ణయంలో భాగంగా జులై 10న కార్మికుల కోరికల దినోత్సవం పాటించాలని సిఐటియు జాతీయ కమిటీ పిలుపు ఇచ్చినట్లు తెలిపారు. గత పదేళ్ళగా సాగించిన సంస్కరణలు, ప్రైవేటీకరణ విధానాలను మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం వేగవంతంగా అమలు చేయటానికి పూనుకుందని అన్నారు. బొగ్గు గనుల వేలానికి పూనుకుందని అన్నారు. ఈపిఎఫ్ సకాలంలో చెల్లించని యజమానులకు విధించే జరిమానాలను బాగా తగ్గించిందని అన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసించాలని అన్నారు. దేశ వ్యాప్తంగా కనీస వేతనం కార్మికులకు రూ.26వేలు అమలు చేయాలని కోరారు. స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు అంశాలపై 10న మండల కేంద్రాల్లో ధర్నాలు జరుగుతాయని అన్నారు. కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సిఐటియు అధ్యక్షులు సిహెచ్ మనిలాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన టిడిపి కూటమి ప్రభుత్వం క్రింది స్థాయిలో పని చేస్తున్న అంగన్‌వాడి, ఆశా, మిడ్ డే మీల్స్, ఇతర రంగాల కార్మికులపై రాజకీయ వేధింపులు గురి చేస్తున్నారని అన్నారు. ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. కార్మికులపై రాజకీయ వేధింపులు ఆపాలని కోరారు. సమావేశంలో సిఐటియు నాయకులు ఎం వసంతరావు, బి హనుమంతరావు, కె శరత్ పాల్గొన్నారు.

శాస్త్రీయ సమాజాన్ని నిర్మించాలి

ప్రజాశక్తి - చీరాల

యుటిఎఫ్ నేత సత్తార్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

ఆధునిక ప్రపంచంలో టెక్నాలజీ, సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్నప్పటికీ మూఢనమ్మకాలకు మాత్రం ప్రజలు బలైపోతున్నారని, మూఢనమ్మకాల బారిన పడకుండా కాపాడాలంటే శాస్త్రీయ సమాజాన్ని నిర్మించాలని జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపకులు ఎవి పుల్లారావు అన్నారు. స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో ఆయన జెవివి, యుటిఎఫ్ నాయకుల ఎస్ఎ సత్తార్ 13వ వర్ధంతి సభ నిర్వహించారు. సమావేశంలో ప్రస్తుత రాజకీయ ప్రణామాలపై మాట్లాడారు. ఉత్తరప్రదేశ్‌లో బాబా కాలి ధూళి కోసం సుమారు 200మంది చనిపోవడం బాధాకరమని అన్నారు. అశాస్త్రీయ భావాలు ప్రజల్లో లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అన్నారు. ఇలాంటి మూఢనమ్మకాలకు అమాయకులు బలి కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతన చట్టాలు రూపొందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక హెూదా సాధించాలని అన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేట్ పరం కాకుండా చూడాలని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలను డెవలప్మెంట్ చేయాలని అన్నారు. పాఠశాల్లో విద్యార్థుల శాతాన్ని పెంచి డ్రాప్ అవుట్లను తగ్గించాలని కోరారు. యుటిఎఫ్ నాయకులు సత్తార్ చిత్రపటానికి నివాళి అర్పించారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని యుటిఎఫ్ నాయకులు ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో జెవివి నాయకులు కుర్రా రామారావు, బి పిచ్చయ్య, యుటిఎఫ్ నాయకులు బండి భిక్షాలుబాబు, జి సూరిబాబు, కె వీరాంజనేయులు, కుర్రా శీను, పాలేటి సురేష్, జాగర్లమూడి వెంకటేశ్వర్లు, రాజేష్, వెలిగొండరెడ్డి, షేక్ జానీబాష పాల్గొన్నారు.

విద్యా కిట్లులను అందజేస్తున్న ఆనందబాబు

విద్యా కిట్లు పంపిణీ

ప్రజాశక్తి - వేమూరు

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి టిడిపి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని శాసన సభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. మండల కేంద్రం వేమూరు మండల పరిషత్ పాఠశాలకు ప్రభుత్వం ద్వారా విడుదలైన పుస్తకాలు, బ్యాగులు, సమదుస్తులను ఎంఎల్ఎ చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. సభకు ఎంఇఒ ఐ వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ ఆనందబాబు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. చంద్రబాబు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు తగిన ప్రణాళికలు రూపొందిస్తున్నారని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసేందుకు తొలి సంతకం చేసినట్లు గుర్తు చేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు కూడా అంకితభావంతో పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో ఉజ్వల భవిష్యత్తు

ప్రజాశక్తి - చీరాల

సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ మురళి

వైఎ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల్లో విద్యర్థుల ఉజ్వల భవిష్యత్తుకు అనుగుణంగా విద్యా బోధన చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ మురళి చెప్పారు. కళాశాల ఆవరణలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కళాశాల్లో అందుతున్న కోర్సులు, విద్యార్థులు సాధిస్తున్న ఫలితాలు, ఇతర అంశాలపై మాట్లాడారు. బాపట్ల, ప్రకాశం జిల్లాలోని చీరాల వైఎ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ప్రైవేట్ కళాశాలలకు దీటుగా బిఎ, బికాం, బీఎస్సీ కోర్సులతోపాటు పీజీ కోర్సులు కూడా అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఇక ఈ కోర్సుల్లో చదువుతున్న విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తూ కళాశాల ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్, స్పోర్ట్స్ వివిధ రంగాల్లో జాతీయ స్థాయిలో పతకాలు సాధించి కళాశాల ఉన్నతకి దోహద పడుతున్నారని అన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు హాస్టల్ సౌకర్యంతో పాటు, స్కాలర్షిప్ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. దీంతోపాటు జెకెసి, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని వెల్లడించారు. మహిళా విద్యకు ఆదర్శంగా నిలుస్తున్న తమ కళాశాల్లో విద్యార్థులను చేర్పించాలని కోరారు.

విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలి

ప్రజాశక్తి - బాపట్ల

విద్యుత్ అధికారులతో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ సమీక్ష

ప్రజలకు విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చేయాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయంలో అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవల అందించాలని అన్నారు. అనివార్యంగా విద్యుత్ సరఫరా నిలిచిపోయిన సమయంలో సిబ్బంది తక్షణమే స్పందించి మరమ్మత్తులు చేసి విద్యుత్ అందించే విధంగా పనిచేయాలని అన్నారు. విద్యుత్ మొండి బకాయిలను వసూలు చేసి ఆదాయం పెంచాలని అన్నారు. నిర్లక్ష్యం వహిస్తే ఉన్నతాధికారులు శాఖపరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు. విద్యుత్ చౌర్యం జరగకుండా చూసుకోవాలని చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ అక్రమ వినియోగానికి పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. కొత్తగా విద్యుత్ మీటర్లు పంపిణీలో గృహ యజమానులను ఇబ్బంది పెట్టొద్దని అన్నారు. ఎవరినైనా ఇబ్బంది పెట్టారని తన దృష్టికి వస్తే సహించేది లేదని పేర్కొన్నారు. పట్టణ ప్రాంతంలో పురపాలక సంఘం ద్వారా అందించే మంచినీటి కోసం అరగంటసేపు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నారని, భవిష్యత్తులో విద్యుత్తు సరఫరా నిలిపివేసే సమస్య లేకుండా అధికారులకు సూచించారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

ప్రజాశక్తి - అద్దంకి

విద్యార్థులకు పుస్తకాలు అందిస్తున్న దృశ్యం

మండలంలోని బొమ్మనంపాడు ప్రాథమిక పాఠశాల (ఎస్సి) నందు హెచ్ఎం మున్నంగి కోటేశ్వరరావు అధ్యక్షతన రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ ఎర్ర మోతు నాగేశ్వరావు పాఠశాల విద్యార్థులకు రూ.10వేల విలువైన నోట్ బుక్స్, పలకలు, పెన్స్, పెన్సిల్, స్కేల్స్ అందజేశారు. ఈసందర్భంగా దాత నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇచ్చిన నోట్ బుక్స్‌ను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో మంచి స్థానంలో నిలవాలని కోరారు. ప్రతి ఏటా విద్యార్థులకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ప్రతి ఏటా విద్యార్థులకు చేయూత అందిస్తున్న దాత నాగేశ్వరరావును హెచ్ఎం కోటేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మస్తాన్ వలి, ఎర్రమోతు సుబ్బయ్య పాల్గొన్నారు.

డీజీపీకి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-దర్శి

డీజీపీతో అనిల్‌కుమార్

ఆంధ్రప్రదేశ్ నూతన డీజీపీగా బాధ్యతలు చేపట్టిన సిహెచ్ ద్వారకా తిరుమలరావును ఎన్ఆర్ఐ టీడీపీ టీమ్ లీడర్ లింగమనేని అనిల్ కుమార్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గంజాయి, మత్తు పదార్థాలపై ఉక్కు పాదం మోపి, బ్లేడ్ బ్యాచ్ నిర్మూలనకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా రాష్ట్రంలో శాంతి భద్రతలు నెలకొల్పి, గత ప్రభుత్వంలో కలిగిన ఇబ్బందులు జరగకుండా చూసుకోవాలని, అదే విధంగా ఎన్ఆర్ఐలకు సంబంధించిన సమస్యలపై దష్టి పెట్టాలని ఎన్ఆర్ఐ టీడీపీ టీమ్ లీడర్ లింగమనేని అనిల్‌కుమార్ కోరారు.

అందరికీ అండగా కూటమి ప్రభుత్వం

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి

ప్రజాశక్తి-శింగరాయకొండ

అందరికీ అండగా ఉండడమే టిడిపి కూటమి ప్రభుత్వ ప్రధానమైన లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శుక్రవారం నాడు టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెంలోని ఆయన నివాసం వద్ద కొండేపి నియోజకవర్గంలోని మర్రిపూడి మండలానికి చెందిన అంగన్వాడి కార్యకర్తలు సమావేశమయ్యారు. మంత్రి డాక్టర్ స్వామి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు ప్రతి సెంటర్లో పిల్లలతో మంచి విద్యను అందించే కేంద్రాలుగా నిలవాలి అన్నారు. నాలుగు నెలల తర్వాత అన్ని కేంద్రాలకు నిధులు మంజూరు చేయించి కొత్త భవనాలను పాత భవనాలను మరమ్మతులు చేయిస్తానని తెలిపారు.అనంతరం పొదిలి మర్రిపూడి మండలాల చెందిన ఆర్యవైశ్యులు వచ్చి ఘనంగా సత్కరించారు. పొదిలి కొండ వద్ద ఆర్యవైశ్య సత్రానికి సహకరించాలని సూచించారు. వెంటనే ఆ దేవస్థానం కార్యదర్శితో మాట్లాడి సమస్యను పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు.

అంగన్‌వాడీల నుంచి అర్జీలు తీసుకుంటున్న మంత్రి డాక్టర్ స్వామి

సాయం అందజేస్తున్న మారెళ్ల సుబ్బారావు

పేద విద్యార్థులకు అండగా ఉంటాం..

ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ల సుబ్బారావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సూర్యశ్రీ దివ్యాంగుల ఛారిటబుల్ ట్రస్ట్ సెక్రటరీ షేక్ సర్దార్‌బాషా ఆధ్వర్యంలో ప్రవాస భారతీయుడు ఖాజా హుస్సేన్ పేద విద్యార్థి షేక్ సలాం ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ చదువుకు అవసరమైన పుస్తకాలు, దుస్తులు అందజేశారు. ట్రస్టు కార్యాలయంలో శుక్రవారం ఒంగోలు నగర అభివద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు ద్వారా వీటిని పంపిణీ చేశారు. సర్దార్ మాట్లాడుతూ బాగా చదువుతున్న పేద విద్యార్థులకు సూర్యశ్రీ ట్రస్ట్ ఆర్థికంగా అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మోటుపల్లి వెంకటేశ్వర్లు (చౌదరి) పాల్గొన్నారు.

దర్శి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలి

మంత్రి నారాయణను కలిసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

ప్రజాశక్తి-దర్శి

దర్శి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణను దర్శి నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరారు. మర్యాదపూర్వకంగా నారాయణను కలిసి దర్శి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. అదేవిధంగా రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడును కలిసి దర్శి నియోజకవర్గంలోని మొగిలిగుండాల చెరువుకు, వెలుగొండ ప్రాజెక్టుకు నిధులు ఇచ్చి నియోజకవర్గానికి సాగునీరు, తాగునీరు వచ్చేందుకు కృషి చేయాలని కూటమి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నట్లు ఆమె తెలిపారు. లక్ష్మి వెంట ఆమె భర్త లలిత సాగర్ ఉన్నారు.

రాష్ట్ర మంత్రి నారాయణను కలిసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్గాలో మంత్రి స్వామి పూజలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం మరియు శింగరాయకొండ ఈదిగామిట్టలో దర్గా వద్ద స్థానిక ముస్లింలు ఏర్పాటు చేసిన హజరత్ మహబూబ్ సుభాన్ గంధం మహెూత్సవంలో గురువారం రాత్రి పాల్గొన్న రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి హాజరయ్యి దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శింగరాయకొండలో షాదీఖానా, ఈదిగమిట్ట, దర్గా, సిమెంటు రోడ్లు, డ్రైనేజీల అభివృద్ధి జరిగింది తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే అని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం మాత్రమే ముస్లింల అభివృద్ధికి కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ సందానిబాషా, షేక్ సనావుల్లా, ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

దర్గా దగ్గర పూజల్లో మంత్రి డాక్టర్ స్వామి

విద్యార్థులకు కిట్లను పంపిణీ చేస్తున్న బోనేని తదితరులు

విద్యా కిట్ల పంపిణీ

ప్రజాశక్తి-కొమరోలు

ప్రకాశం జిల్లా కొమరోలు మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తాటిచెర్ల మోటులో శుక్రవారం గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు కొమరోలు మండల టిడిపి అధ్యక్షులు బొనేని వెంకటేశ్వర్లు విద్యా కిట్లను విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, శ్రీనివాస రెడ్డి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలకు తరగతి గదులు కొరత వుందని ఉపాధ్యాయులు బోనేని వెంకటేశ్వర్లుకు తెలుపగా ఎంఎల్‌ఏ ముత్తుముల అశోక్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి మంజూరుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు.

బోధనలో సహకారానికే టీచ్ టూల్ శిక్షణ

ప్రజాశక్తి-గిద్దలూరు

బోధనలో ఉపాధ్యాయులకు సహకారం అందించడానికే టీచ్ టూల్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ డిఇఒ చంద్ర మౌళీశ్వర్ అన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాలలో టీచ్ ప్రైమరీ లో భాగంగా ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులను పలు ప్రశ్నలు వేసి సమాధానాలు తెలుసుకున్నారు. ట్రైనింగ్ సెంటర్ వసతులు, నిర్వహణ పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ పలు దేశాలలో తరగతి గదులలో బోధనా కార్యక్రమం ఎలా జరుగుతుందో పరిశోధన చేసి బోధనలో ఉపాధ్యాయులకు సహకారం అందించే ఉద్దేశంతో ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. తరగతి గది బోధనాభ్యసనలో పరిశీలన అనేది చాలా కీలకమైన అంశం అన్నారు. ఉపాధ్యాయులు శిక్షణలో నేర్చుకున్న అంశాల ఆధారంగా తరగతి గదిలో జరిగే బోధనాభ్యసన గురించి నిరంతరం పరిశీలన చేయడం ద్వారా ఉత్తమ ఫలితాలను సాధించవచ్చునన్నారు. కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ వారణాసి గిరిధర్ శర్మ ట్రైనింగ్ మాస్టర్ ట్రైనర్స్ బత్తిని వెంకటేశ్వర్లు గౌడ్, వాడకట్టు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న చంద్ర మౌళీశ్వర్

అభివృద్ధికి సహకరించాలి: బూచేపల్లి

ప్రజాశక్తి-దర్శి

మండల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తాళ్లూరు మండలం సర్వసభ్య సమావేశం ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ వివిధ అంశాలకు సంబంధించిన 13 మంది అధికారులు రావాల్సి ఉండగా నలుగురు మాత్రమే వచ్చారని అన్నారు. హాజరుకాని అధికారులు ఇచ్చి వచ్చే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. సభలో ఉన్న ఎమ్మెల్యే ప్రశ్నకు ఎంఇఓ జి సుబ్బయ్య సమాధానం ఇస్తూ అన్ని పాఠశాలలకు పుస్తకాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. అదే విధంగా సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల్లో నీరు తక్కువగా ఉన్నందున ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పరిశుభ్రంగా చేసి నీటిని అందించాలన్నారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ అధికారులు కొంతమంది తన పర్మిషన్ తీసుకున్నారని, కానీ పర్మిషన్ తీసుకోని అధికారులపై చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ మండల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కె యుగకీర్తి, వైస్ ఎంపీపీ ఇడమ వెంకటేశ్వరరెడ్డి, సర్పంచుల సంఘం మండలం అధ్యక్షుడు మారం ఇంద్రసేనారెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి

నేడు బ్రిలియంట్ మెగా ఎడ్యుకేషన్ ఫెయిర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

బ్రిలియంట్ మెగా ఎడ్యుకేషన్ ఫెయిర్ శనివారం ఉదయం తొమ్మిది గంటలకు స్థానిక ఏ1 ఫంక్షన్‌హాల్‌లో ప్రారంభమవుతుందని బ్రిలియంట్ కంప్యూటర్స్ అధినేత డాక్టర్ షేక్ న్యామతుల్లా బాషా, డాక్టర్ షేక్ తాహూరా ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సంవత్సరం బ్రిలియంట్ సంస్థ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమం విద్యార్థులకు మరియు నిరుద్యోగులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. కార్యక్రమానికి దేశంలోని అనేక యూనివర్సిటీల ప్రొఫెసర్లు, యాజమాన్యాలు, యాజమాన్య ప్రతినిధులు, వివిధ రంగాలలో నిష్ణాతులైన ప్రముఖులు, హాజరై సూచనలు సలహాలు అందిస్తారన్నారు. ముఖ్యఅతిథిగా ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు, కలెక్టర్ ఎ.అమీమ్ తన్సారియా, రిటైర్డ్ డిజిపి కెఆర్‌ఎం కిషోర్ కుమార్ హాజరవుతారని పేర్కొన్నారు. త్వరలో జరగబోయే ఇంజనీరింగ్ మరియు నీట్ సంబంధించి వెబ్ కౌన్సిలింగ్‌పై కూడా ఈ కార్యక్రమంలో అవగాహన ఉంటుందన్నారు.

వాహనదారులు హెల్మెట్ ధరించాలి: సిఐ

ప్రజాశక్తి-శింగరాయకొండ

వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని శుక్రవారం నాడుశింగరాయకొండ సిఐ దాచేపల్లి రంగనాథ్ హెల్మెట్ మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ స్టేషన్ దగ్గర వాహనదారులను ఆపి హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ఉపయోగాలు గురించి వివరించారు. ప్రస్తుతం యువత వాహనాలు వేగంగా వెళుతున్న సమయంలో ప్రమాదాలు చోటుచేసుకున్న సమయంలో హెల్మెట్ ద్వారా ప్రాణాపాయాలు ఉండవని వివరించారు. జాతీయ రహదారి మీద హెల్మెట్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని సూచించారు. ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్‌ను తప్పనిసరిగా వాడే విధంగా చూసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. మీరు వెంట ఏఎస్ఐ మహబూబ్‌బాషా, షేక్.షాకీర్ తదితరులు ఉన్నారు.

అవగాహన కల్పిస్తున్న సిఐ రంగనాథ్

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-చీమకుర్తి

ఎంఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ మక్కెన థామస్ ఆధ్వర్యంలో చీమకుర్తి మండలంలోని గోనుగుంటలో జిల్లాపరిషత్, మండల పరిషత్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా థామస్ మాట్లాడుతూ మనిషికి మనిషే ప్రత్యక్షంగా సాయం చేసుకోగలరని, ఈ రోజు మీకు ఎంతోకొంత సాయం అందుతుందని ఏదో రోజు మీరు సాయం అందించే స్థాయికి ఎదుగుతారని చెప్పారు. కార్యక్రమంలో చీమకుర్తి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, గోనుగుంట గ్రామ పంచాయతీ సర్పంచ్ సాదు మోహన్‌రావు, ముప్పూరి రంగా, గోపవరపు శ్రీనివాసరావు, బొక్కా రత్నం, దావులూరి అనిల్ పాల్గొన్నారు. సభకి స్కూలు హెడ్ మాస్టర్ బండి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.

నోటు పుస్తకాలతో విద్యార్థులు

10న కోర్కెల దినం

ప్రజాశక్తి-కొండపి

ఈ నెల 10వ తేదిన కోర్కెల దినం సందర్భంగా అన్ని మండలాల్లో నిరసన వ్యక్తం చేసి సంబంధిత అధికారికి అర్జీలు ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. కొండపి నియోజకవర్గంలోని ఆరు మండలాలో ఈ కార్యక్రమం జరపాలని, అంగన్‌వాడీ, ఆశా, విఓఏ, మధ్యాహ్న భోజన కార్మికులు, సమన్వయం చేసుకొని జరపాలి అన్నారు. సిఐటియు సహకారం తీసుకొని వారితో ఆటో, భవన కార్మికులను కూడా కలుపుకోవాలని సూచించారు.

మృతదేహానికి నివాళులర్పిస్తున్న అశోక్ బాబు

కౌతరపు ప్రసాద్‌కు మాతృ వియోగం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

భట్టిప్రోలు గ్రామ వైసీపీ నాయకులు కౌతారపు ప్రసాదుకు మాతృ వియోగం కలిగింది. ప్రసాదు తల్లి శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందగా ఆమె మృత దేహానికి వైసీపీ ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు పూల మాల వేసి నివాళి అర్పించారు. ఆమె మృతికి సంతాపం తెలిపారు. కుంటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు. ప్రసాద్‌కు పార్టీ అండగా ఉంటుందని భరోసాని ఇచ్చారు. నివాళి అర్పించిన వారిలో వైసీపీ మండల మాజీ కన్వీనర్ పడమట శ్రీనివాసరావు, పట్టణ కార్యదర్శి కుందేటి రమేష్, ఎంపీటీసీ కౌతారపు పిచ్చయ్య శాస్త్రి, వేల్పూరి చిన్నారి, వేల్పురి నాగేశ్వరరావు, బండారు శ్రీనివాసరావు ఉన్నారు.

నిత్యవసర సరుకులు అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

అబ్దుల్ కలాం ఫౌండేషన్ చేయూత

ప్రజాశక్తి - కర్లపాలెం

అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫౌండేషన్ ప్రెసిడెంట్, గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష తెలిపారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్లపాలెం ఎం వి రాజుపాలెంలో నిరుపేద మహిళకు 10కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం, నిత్యావసర సరుకులు, దుప్పట్లు, అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక చేయూత అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో షేక్ హబీబ్, షేక్ జిలాని, షేక్ బహదూర్ బాష, ఎస్‌బి కరిముల్లా పాల్గొన్నారు.

అభినందనలు తెలిపిన ఎఐటీయూసీ నాయకులు

నూతన ఇసుక పాలసీపై హర్షం

ప్రజాశక్తి - రేపల్లె

రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 8 నుండి ప్రవేశపెట్టనున్న ఉచిత ఇసుక విధానం పట్ల ప్రజలు, ప్రజాసంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. నిర్మాణ రంగంలో పనిచేస్తున్న లక్షలాది మంది కార్మికులకు జీవనోపాధిని కల్పించే విధంగా ప్రభుత్వం నూతన ఇసుక పాలసీని తీసుకు రావడం అభినందనీయమని ఎఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు పి నాగాంజనేయులు అన్నారు. రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో బాగంగా ఇసుక ఉచ్చితంగా ఇచ్చేందుకు నిర్ణయం తీసుకోవడం వలన గత 5ఏళ్లుగా ఇసుక అందుబాటులో లేక వేలాది మంది భవన నిర్మాణా కార్మికులు ఉపాధి అవకాశాలు కొల్పోయారని చెప్పారు. గత ప్రభుత్వం దెబ్బ తీసిన భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించి కార్మికుల సంక్షేమానికి భరోసా కల్పించాలని కోరారు. సమావేశంలో సిపిఐ ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ, గొట్టుముక్కల శ్రీమన్నారాయణ, గోవాడ శ్రీనివాసరావు, బండారు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

- ఫామ్ 7 కేసులపై లోతైన విచారణ జరపాలి
- అమరావతి, నల్లమడ రైతులపై కేసులు ఎత్తేయాలని వినతి
- హెూం మంత్రి అనితను కలిసిన ఎంఎల్ఎ ఏలూరి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

హెూం మంత్రి వంగలపూడి అనితను పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు విజయవాడలోని హెూం మంత్రి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గంలోని వివిధ సమస్యలను హెూం మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. గత ప్రభుత్వం హయాంలో పెట్టిన అక్రమ కేసులు, పోలీస్ స్టేషన్ల ఆధునీకరణ, నూతన వాహనాలు, నూతన అగ్నిమాపక కేంద్రం, ఎస్సీ, ఎస్టీ కేసులు, ఫామ్ 7కేసుల పురోగతి తదితర అంశాలపై చర్చించారు. రాజధాని అమరావతిని కొనసాగించాలని రైతులు 2021 నవంబర్లో శాంతి యుతంగా చేపట్టిన పాదయాత్ర సందర్భంగా వారిపై పెట్టిన అక్రమ కేసులు ఉపసంహరించాలని కోరారు. పర్చూరు నియోజకవర్గంలో గుంటూరు ఛానల్ పొడిగించాలని దీక్ష చేపట్టిన నల్లమడ రైతులపై పెట్టిన కేసులను తక్షణమే ఎత్తివేయాలని కోరారు. అధికారం కోసం వైసిపి నేతలు అడ్డదారిలో తెలుగుదేశం సానుభూతిపరుల ఓట్లు తొలగించేందుకు పర్చూరు నియోజకవర్గంలో గంపగుత్తగా వందల సంఖ్యలో ఫామ్ 7దరఖాస్తులు చేసిన విషయాన్ని హెూం

హెూం మంత్రి అనితతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఏలూరి

మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఓట్లు తొలగించేందుకు అక్రమ మార్గంలో కుట్రలకు పాల్పడిన వారిపై ఎలాంటి విచారణ జరపకుండా నీరుగార్చిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల సమయంలో తెలుగుదేశం నేతలు, కార్యకర్తలపై పెట్టిన ఎస్సీ, ఎస్టీ కేసులను పున సమీక్షించాలని అన్నారు. పర్చూరు నియోజకవర్గంలో నూతన అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. స్థానిక ప్రజలు అత్యధిక శాతం వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని, అనుకోని ప్రమాదాలు జరిగితే సుదూర ప్రాంతమైన చీరాల నుంచి అగ్నిమాపక వాహనం రావాల్సినందున అపార నష్టం జరుగుతుందని అన్నారు. తక్షణమే అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. నియోజకవర్గం రెండు సబ్ డివిజన్ల పరిధిలో ఉన్నందున ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. దీనికి పరిష్కారంగా పర్చూరులో నూతన సబ్ డివిజన్ కార్యాలయాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని కోరారు. అన్ని పోలీస్ స్టేషన్లను ఆధునీకరించి, నూతన వాహనాలను సమకూర్చాలని కోరారు. నూతన సర్కిల్ కార్యాలయాల ఏర్పాటు ఆవశ్యకతను వివరించారు. దీనిలో మార్టూరు - యద్దనపూడి మండలాలను మార్టూరు సర్కిల్‌గా, పర్చూరు - కారంచేడు మండలాలను పర్చూరు సర్కిల్‌గా, ఇంకొల్లు - చిన్నగంజాం మండలాలను ఇంకొల్లు సర్కిల్‌గా ఏర్పాటు చేసేలా తక్షణం చర్యలు తీసుకోవాలని కోరారు. మార్టూరులో ఏర్పాటు చేసిన అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్‌ను సాధారణ స్టేషన్‌గా మార్చాలని పేర్కొన్నారు. జాతీయ రహదారి పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లను మోడల్ స్టేషన్లుగా తీర్చిదిద్దాలని, ఆధునిక సౌకర్యాలు కల్పించాలని కోరారు.

నూతన క్రిమినల్ చట్టాలకు వ్యతిరేకంగా నిరసన

ప్రజాశక్తి - రేపల్లె

ప్రజా వ్యతిరేక నూతన క్రిమినల్ చట్టాల అమలు నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు శుక్రవారం నిరసన చేపట్టారు. పార్లమెంటులో ఎలాంటి చర్చ లేకుండానే కేంద్ర ప్రభుత్వం రెండు రోజుల క్రితం అమలులోకి తీసుకువచ్చిన నేర చట్టాలపై వెంటనే పున సమీక్ష జరగాలని డిమాండ్ చేస్తూ న్యాయవాదులు నిరసన తెలిపారు. నూతన నేర చట్టాల అమలును నిరసిస్తూ న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు కేసన గోపాలరావు నేతృత్వంలో న్యాయవాదులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టాలు పేద ప్రజలకు వ్యతిరేకంగా, ప్రశ్నించే గొంతుకలను అణిచివేసే విధంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. 90శాతం పాత చట్టాలనే అమలు చేస్తున్నామని చెబుతూ కొత్తగా కోర్టులు, పోలీసులు, అధికారులకు అనుకూలంగా విశేషాధికారాలు కట్టబెట్టే విధంగా చట్టాలను తీసుకువచ్చారని అన్నారు. తక్షణమే నూతన చట్టాల అమలును నిలిపివేయాలని డిమాండ్ చేశారు. బాధితుల ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్ నమోదుచేయ కుండా జరిగిన సంఘటనపై పోలీసులు ప్రాథమిక విచారణ జరిపిన తర్వాత ఎఫ్ఐఆర్‌ను నమోదు చేయవచ్చనే నిబంధన పెట్టడం దారుణమని అన్నారు. ఈ చట్టం ప్రకారం పోలీసులకు అపరిమిత అధికారాలు ఇచ్చినట్లేనని తెలిపారు. ఒక వ్యక్తిని రిమాండుకు తరలించిన తర్వాత 15 రోజుల వరకు పోలీస్ కస్టడీలోకి తీసుకునే సమయాన్ని 90రోజులకు

కోర్టు ఆవరణలో నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

పొడిగించడం తగదన్నారు. ఈ కారణంగా ముద్దాయిలు చాలాకాలం జైళ్లలో మగ్గాల్సిన పరిస్థితులు ఏర్పడతాయని అన్నారు. ఇలా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన నేర చట్టాల్లో అనేక మార్పులు చోటు చేసుకున్నాయని అన్నారు. ఐపీసీలో 511 సెక్షన్లు ఉండగా ఇప్పుడు అమలులోనికి వచ్చిన బీఎన్ఎస్ఈ 358 చట్టాలు మాత్రమే ఉన్నాయని చెప్పారు. సెక్షన్ల నెంబర్లు కూడా చాల వరకు మారాయని తెలిపారు. చీటింగ్ కేసుకు సంబంధించి ఐపీసీ సెక్షన్ 420 ఉండగా ఇది అందరి మెదళ్లలో ఎక్కువగా పాతుకుపోయిందని అన్నారు. అనేక సినిమా డైలాగుల్లోనూ వినిపించిందని అన్నారు. ఇప్పుడు బీఎన్ఎస్‌లో చీటింగ్ కేసుకు సెక్షన్ 318 వర్తించనుందని తెలిపారు. ఇలా అనేక సెక్షన్లలో మార్పులు చేర్పులు జరిగాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చిన నూతన నేర చట్టాలపై పూల సమీక్ష చేయాలని కోరారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఆళ్ల సూరిబాబు, రబ్బాని, దారం సాంబశివరావు, దోవ రమేష్ రాంజీ, సంజయ్ పాల్గొన్నారు.

శిక్షణలో మాట్లాడుతున్న సిపిఒ శ్రీనివాసరావు

వ్యవసాయ గణనపై శిక్షణ

ప్రజాశక్తి - అద్దంకి

వ్యవసాయ గణన 2021 -22 రెండవ విడత గణనకు, పర్యవేక్షకులకు స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ వ్యవసాయ గణ భారత ప్రభుత్వంచే ప్రతి ఐదేళ్లకు ఒక సారు ఆంధ్రప్రదేశ్ ఆర్థ గణాంక శాఖ ద్వారా నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి విడత గనక కొనసాగింపని అన్నారు. ఈ విడతలో మండలంలో ఎంపిక చేసిన 20శాతం గ్రామాల్లోని అర్హత కలిగిన కౌలు దారులకు క్రింది సమాచారం 2021- 22 సంవత్సరానికి రెవెన్యూ రికార్డుల ప్రకారం అడంగులు సేకరించాలని అన్నారు. కమతపు దారిని భూ విస్తీర్ణంనకు సంబంధించి 2021- 22 సంవత్సరపు భూ వినియోగం వివరాలు, సాగు చేసిన వివిధ పంటల వివరాలు, వాటి నీటిపారుల స్థితి, కమతపు ప్రధాన నీటి వనరు గురించి పర్యవేక్షణ విధులు, బాధ్యతలు గురించి గణకుని విధులు, బాధ్యతలు గురించి వివరించారు. కార్యక్రమంలో డి రజిని చాముండేశ్వరి, ఎఎస్ఓ ఆర్ అమర్నాథ్, ఎఎస్ఓ ఎస్‌వి సుబ్రమణ్యం, ఎఎస్ఓ ఎన్ అనూష, కోరిసిపడు మండల గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ఆలయానికి రూ.40లక్షల విరాళం

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక అభయాంజనేయ స్వామి దేవస్థానం ప్రాంగణంలో వంటశాల భవనం, పూజారి, వాచ్ మన్ గదుల నిర్మాణం నిమిత్తం తిమ్మసముద్రం వాస్తవ్యులు ప్రస్తుతం అమెరికాలో ఉంటున్న ఎన్ఆర్ఐ, జనసేన నాయకులు మన్నెం శ్రీకాంత్, అతని కుటుంబ సభ్యులు, మిత్ర బృందం రూ.40లక్షల భారీ విరాళాన్ని ప్రకటించారు. దాతృత్వ గుణం, పెద్ద మనసుతో దేవస్థానం అభివృద్ధికి సహకరిస్తున్న దాత మన్నెం శ్రీకాంత్‌కు విగ్రహ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

జగన్మోహన్‌రెడ్డి భాష మార్చుకోవాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఐదేళ్లుగా అరాచక పాలన కొనసాగించిన జగన్మోహన్‌రెడ్డి నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉద్దేశించి వ్యాఖ్యానించటం సరికాదని టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నెల్లూరు జైలులో ఉన్న మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పరామర్శించిన అనంతరం జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విధ్వంస రాజకీయాలకు పాల్పడుతూ విష సంస్కృతికి చంద్రబాబు బీజం వేస్తున్నాడని చెప్పటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి లేకుండా యుద్ధం సఫలంతోపాటు విష సంస్కృతికి తెరలేపింది జగన్మోహన్‌రెడ్డి కాదాని

తూనుగుంట్ల సాయిబాబా

ప్రశ్నించారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలు భావ స్వేచ్ఛ ప్రకటన కోల్పోయారని అన్నారు. దీని కారణంగానే గత నెలలో జరిగిన ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డికి ఓట్ల రూపంలో ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు. అయినప్పటికీ తన ప్రవర్తన, భాషలో మార్పు రాకపోవడం విచార కరమని అన్నారు. చంద్రబాబు అధికారం చేపట్టి నెలరోజులు కూడా గడవక ముందే పాలనలో సమూల మార్పులు చేపట్టారని, భవిష్యత్తులో ప్రజలు వైసీపీ ప్రభుత్వాన్ని మర్చిపోతారేమోనని భయంతో జగన్మోహన్‌రెడ్డి ఏదో రూపంలో ప్రజల దృష్టిని మళ్లించాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. కానీ ప్రజలు కోరుకునే అభివృద్ధిని చంద్రబాబు అందిస్తారని పేర్కొన్నారు. ఇకనైనా జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కాదన్న విషయాన్ని గుర్తించుకుని ప్రభుత్వం పట్ల సద్విమర్శలు చేసి ప్రజల మన్ననలు పొందాలని కోరారు.

నేడు మంత్రి గొట్టిపాటి సమీక్ష

ప్రజాశక్తి అద్దంకి

రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు గొట్టిపాటి రవికుమార్ శనివారం ఉదయం 11 గంటలకు స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో సమీక్ష సమావేశంలో పాల్గొంటారని కమిషనర్ సత్యనారాయణ తెలిపారు. పట్టణంలోని వివిధ సమస్యలపై చర్చించనున్నారు.

ప్రజాశక్తి 7
శనివారం 6 జూలై 2024

ఆదర్శవంతంగా అంగన్వాడీ కేంద్రం

ప్రజాశక్తి - పంగులూరు

నూజిళ్లపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం

చిన్న పిల్లలకు చదువు చెప్పటమే కాకుండా వారికి రుచి కరమైన భోజనం వడ్డిస్తూ, వారి ఆరోగ్యం పట్ల బాధ్యత వహిస్తూ ఆదర్శవంత అంగన్‌వాడీ కేంద్రం గా నూజిల్లపల్లి అంగన్‌వాడీ కేంద్రం పనిచేస్తుంది. ఈ అంగన్ వాడి కేంద్రాన్ని "ప్రజాశక్తి" శుక్రవారం పరిశీలించగా కేంద్రంలో 11 మంది పిల్లలు, ముగ్గురు గర్భవతులు, నలుగురు బాలింతలు, 18మంది కిషోర్ బాలికలు ఉన్నారు. కేంద్రంలో కార్యకర్తగా కాకాని శ్రీదేవి, ఆయా మన్నెం సుబ్బాయమ్మ పనిచేస్తున్నారు. ఈ అంగన్‌వాడీ కేంద్రం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో ఉన్నది. నూతనంగా నిర్మించిన భవనంలో అంగన్‌వాడి కేంద్రం అటు చిన్న పిల్లలకు, ఇటు బాలింతలు, గర్భవతులకు అందరికీ అందుబాటులో ఉంది. ఏడు నెలల వయసు నుండి 3ఏళ్ల వరకు వయసు గల పిల్లలకు నెలకు 25గుడ్లు, బాలామృతం ఒక ప్యాకెట్, రెండున్నర లీటర్ల పాలు ఇస్తున్నామని అంగన్ వాడీ టీచర్ కాకాని శ్రీదేవి తెలిపారు. 3ఏళ్ల వయసు నుండి ఆరేళ్లలోపు పిల్లలకు స్కూలు దగ్గరే పాలు, గుడ్డు, రోజువారి మెనూ ప్రకారం భోజనం అందజేస్తున్నట్లు తెలిపారు.కిషోర్ బాలికలు, బాలిం తలు, గర్భవతులకు మూడు కిలోల బియ్యం, ఒక కేజీ కంది పప్పు, అర కేజీ నూనె, 25 గుడ్లు, ఐదు లీటర్ల పాలతో పాటు బెల్లం, అటుకులు, రాగి పిండి, ఖర్జూరం, పప్పు చెక్కతో కూడిన బాల సంజీవని కిట్లును అందిస్తున్నట్లు తెలిపారు. కేంద్రానికి వచ్చే పిల్లలతో పాటు గర్భవతులు, బాలింతలు, కిషోర్ బాలికల ఆరోగ్య విషయమై ఎప్పటి కప్పుడు పరిశీలిస్తున్నామని తెలిపారు. వారికి తగిన మం దులను అందిస్తూ, ఆరోగ్యవరమైన సూచనలు సలహాలు ఇస్తున్నట్లు తెలిపారు. కేవలం ఉద్యోగం చేసినందుకు వచ్చే జీతం కోసమే కాకుండా ఈ ప్రాంతంలో ఉండే పిల్లలను, వారి భవిష్యత్తును కాపాడాలనే ఉద్దేశంతో బాధ్యతాయుతంగా పనిచేస్తున్నట్లు తెలిపారు.

అధ్వానంగా ఆదిపూడి రహదారి

ప్రజాశక్తి - కారంచేడు

అధ్వన్నంగా ఉన్న ఆదిపూడి రహదారి

మండలంలో కారంచేడు నుంచి రామానాయుడు స్టేడియం పక్క నుంచి ఆదిపూడి మీదుగా నూతలపాడు వెళ్లడానికి సుమారు 10కిలోమీటర్ల దూరం ఉన్న ప్రధాన రహదారి గత ఐదేళ్లగా అధ్వానంగా మారింది. ఐదేళ్లగా రహదారిని పట్టించుకునే నాధుడే కరువయ్యాడని రైతులు చెప్తున్నారు. దీనికి తోడు గతేడాది కురిసిన భారీ వర్షాలు, వరదలకు రహదారి మీద రెండు అడుగులకుపైగా నీరు చేరి రహదారిపై ఉన్న తారు పూర్తిగా గుల్ల బారింది. ప్రస్తుతం వ్యవసాయ సీజను ప్రారంభం కావడంతో రైతులు వ్యవసాయ పనులకు వెళ్లడానికి ఉపయోగించే ఈ రహదారి గుంతల మయంగా కావడంతో వాహనాలు చెడిపోతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు స్కిడ్ అయ్యి ప్రమాదాలకు గురై గాయాలు పాలైన సంఘటనలు ఉన్నాయి. గత కొన్నేళ్ల నుంచి బాధపడుతున్నామని వాహనదారులు వాపోతున్నారు. కొత్త ప్రభుత్వంలో సంబంధిత అధికారులు చొరవ తీసుకొని రహదారిని అభివృద్ధి చేయాలని కోరుతున్నారు. వర్షాకాలంలో ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే మరింత ఇబ్బందిగా ఉంటుందని అంటున్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన

ప్రజాశక్తి - కర్లపాలెం

సమావేశంలో మాట్లాడుతున్న లీగల్ అడ్వైజర్ మౌనిక

మండలంలోని పెద్దింటమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో బాపట్ల ఐసీడీస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో నూతన చట్టాలు (భారతీయ న్యాయ సంహిత)పై మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఐసీపీఎస్ బాలల పరిరక్షణ లీగల్ అడ్వైజర్ మౌనిక, కౌన్సిలర్ రోజిలిన్ మాట్లాడుతూ నూతన చట్టాలు, బాల్య వివాహాలు, దత్తత, మహిళలపై అత్యాచారాలు, పోక్సో చట్టంపై అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసీపీఎస్ బాలల పరిరక్షణ అధికారి పి పురుషోత్తమరావు, ఐసీడీఎస్ సుపర్వైజర్ శేషుకుమారి, నాగమల్లేశ్వరి, సౌజన్య పాల్గొన్నారు.

బధిరుల పాఠశాలలో నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి - అద్దంకి

నిత్యావసర సరుకులు అందజేస్తున్న భీమా ఉద్యోగులు

ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అస్సొసియేషన్ 74వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా స్థానిక బధిరుల పాఠశాలలో రూ.30వేల విలువైన నిత్యావసర వస్తువులను శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీనియర్ బ్రాంచ్ మేనేజర్ మాధవకృష్ణ మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ యూనియన్ ముందు వరుసలో ఉంటుందని అభినందించారు. స్థానిక ఉద్యోగ సంఘ కార్యదర్శి తోటకూర సత్యనారాయణ మాట్లాడుతూ తమ సేవా కార్యక్రమాలు ఇలాగే ప్రతి ఏటా కొనసాగుతాయని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు వినీత్, కోశాధికారి తవ్వా రవి, సహాయ కార్యదర్శి బి శ్రీవాణి, ఎబిఎం ఖాదర్ మస్తాన్, డిఒ రాజశేఖరరెడ్డి, దత్తు రాంబాబు, హరీష్, డివిఎం సత్యనారాయణ విద్యార్థులకు మిఠాయిలు పంచారు. బధిరుల పాఠశాల ప్రిన్సిపల్ సురేంద్రబాబు యూనియన్ మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

నరేంద్రవర్మకు వినతిపత్రం అందిస్తున్న రైతు నాయకులు

నల్లమడ డ్రైన్ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

ప్రజాశక్తి - బాపట్ల

వేలాది ఎకరాల పంట పొలాలను వరద ముంపు బారి నుండి పరిరక్షించేందుకు నల్లమడ డ్రెయిన్ విస్తరణ, అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ నల్లమడ రైతు సంఘం నాయకులు శాసన సభ్యులు నరేంద్రవర్మకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతు నాయకులు కొల్లా రాజమోహన్, కారుమంచి విజయకుమార్, గోవాడ సత్యనారాయణ, కొల్లా రామన్, కోట హరిబాబు నాయుడు, సుబ్బారావు, గోరంట్ల బాబు, ముప్వా సుబ్బారావు, ఆబ్బిశెట్టి నరసింహం, కె కోటేశ్వరరావు, గడ్డిపాటి శ్రీనివాసరావు, డి రామారావు, పిసి సాయిబాబు, గుదే రాజారావు, జివి బ్రహ్మం, సత్యనారాయణ గుప్తా, వెంకటేశ్వర్లు, జమృద్ భాషా, డివి రమణయ్య, పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఇఒ బి సుధాకర్

చేతుల పరిశుభ్రతపై అవగాహన

ప్రజాశక్తి - అద్దంకి

స్టాప్ డయేరియా కార్యక్రమంలో భాగంగా ఎంఇఒ బి సుధాకర్ మండలంలోని తిమ్మాయపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో విద్యార్థులకు హ్యాండ్ వాష్ గురించి వివరించారు. విద్యార్థుల చేత ప్రాక్టీస్ చేయించారు. తిమ్మాయపాలెం ఎస్సీ పాఠశాల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయులకు కొన్ని సలహాలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో హెచ్ఎంలు పి గంగాధర్, ఎంవి రమణా రెడ్డి, ఎఎస్ఎం భారతి, సుదేష్ణ కుమారి, క్లస్టర్ ఎం రమేష్, స్థానిక సచివాలయ ఎస్ఎం, ఎంఎల్‌హెచ్‌పి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అనాధ మహిళను ఆశ్రమానికి తరలిస్తున్న దృశ్యం

సహృదయ సేవలకు అభినందన

ప్రజాశక్తి - భట్టిప్రోలు

సహృదయ సేవా సంస్థ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని ఫౌండేషన్ సభ్యులు రవీంద్రబాబు తెలిపారు. గుంటూరు ప్రభుత్వ వైద్యశాల్లో అనాధగా పడి ఉన్న నరసరావుపేటకు జిల్లా మాడుగుల గ్రామానికి చెందిన కమలమ్మకు షుగర్ వ్యాధి శోకంతో కాలు దెబ్బతిని వైద్యులు కాలు తీసివేయగా ఆమెను భరించలేని కుమార్తె అక్కడే వదిలేసి వెళ్లిపోవడంతో భిక్షాటన చేసుకుంటూ వైద్యశాల ఆవరణలో జీవిస్తోంది. ఈ సమాచారం తెలుసుకున్న సహృదయ సేవా సంస్థ సభ్యులు మానవతా దృక్పథంతో మదర్ థెరిసా బాటలో ఆమెను పలకరించి ఆశ్రమంలో చేర్పించడానికి పోలీసులు సహాయం కోరి తీసుకువెళ్లి ఆశ్రమంలో చేర్పించినట్లు రవీంద్రబాబు పేర్కొన్నారు. 2013 నుండి ఇప్పటి వరకు 247 మంది అనాధలు, వృద్ధులు, వికలాంగులను ఆశ్రమంలో స్వచ్ఛందంగా చేర్పించినట్లు తెలిపారు.

పారిశుధ్య పనుల పరిశీలన

ప్రజాశక్తి - ముండ్లమూరు

మండలంలోని పోలవరం, వేముల పంచాయతీల్లో పారిశుధ్య పనులను డిఎల్పిఒ ఆర్ పద్మ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో సైడ్ డ్రైమ్స్ లో పూడిక తీయాలని చెప్పారు. రాబోవు వర్షా కాలంలో మురుగు నీరు నిల్వ ఉండి దోమల వలన విష జ్వరాలు వచ్చే ప్రమాదం ఉందని అన్నారు. పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులు పారిశుద్ధంపై చర్యలు చేపట్టి గ్రామాల్లో మురుగు కాలువలను శుభ్రం చేయించాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచి గజ్జల ఆదమ్మ సుబ్బారెడ్డి, సంబారి లీలమ్మ, ఈఓపిఆర్ డి శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శులు ఎస్‌కె మౌలాలి, సమీరా పాల్గొన్నారు.

24న డి సెట్ కంప్యూటర్ ఆధారిత పరీక్ష

ప్రజాశక్తి - బాపట్ల

డి సెట్ 2024 కంప్యూటర్ ఆధారిత పరీక్ష ఈనెల 24న ఉదయం 10గంటల నుండి 12.30వరకు చీరాల సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కాలేజీలోని టిసిఎస్ అయాన్ సెంటర్లో ఆన్ లైన్ ద్వారా పరీక్ష నిర్వహించనున్నట్లు ఇన్ చార్జి డిఇఒ డి వెంకటేశ్వర్లు శుక్రవారం తెలిపారు. పరీక్షకు 240 మంది విద్యార్థులు హాజరు కానున్నారని అన్నారు. పరీక్ష కేంద్రానికి డిపార్ట్ మెంట్ అధికారిగా చీరాల ఎంపిడిఒ సుబ్రమణ్యేశ్వరరావును నియమించినట్లు తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల హాల్ టికెట్లో పొరపాట్లు సరి చేసుకునేందుకు డిపార్ట్ మెంట్ అధికారి ద్వారా సరిచేసుకోవచ్చని అన్నారు. 9885688786 నంబరుకు ఫోన్ చేసి పరీక్ష వివరాలు తెలుసుకోవచ్చని అన్నారు. ఈ పరీక్షకు సంబంధించి సందేహాల నివృత్తికి డిఇఒ కార్యాలయంలో పిర్యాదుల విభాగం ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. విద్యార్థులు వారికి కేటాయించిన పరీక్ష సెంటకు గంట ముందుగా హాజరు కావాలని పేర్కొన్నారు.

పాదయాత్రలో చుండూరు నాయకులు

ప్రజాశక్తి - వేమూరు

కొల్లూరు మండల మాజీ ఎంపీపీ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూదన ప్రసాద్ తిరుపతి వరకు చేపట్టిన పాదయాత్రలో శుక్రవారం చుండూరు మండలం టిడిపి, జనసేన నాయకులు కలిసి సంఘీభావం తెలిపారు. శుక్రవారం ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు నుండి బయలుదేరిన పాదయాత్రలో చదలవాడ గ్రామం వద్ద మధుసూదన్ ప్రసాదను కలిసి పూలమాల వేసి అభినందించారు. తిరుమల చేరేవరకు నియోజకవర్గం నుండి ప్రతిరోజు నాయకులు, కార్యకర్తలు పాల్గొంటూనే ఉంటారని తెలిపారు.

ఒంటరి మహిళకు ట్రైసైకిల్ పంపిణీ

ప్రజాశక్తి-కొమరోలు

మండలంలో బాదినేనిపల్లి గ్రామానికి చెందిన నిరుపేద ఒంటరి మహిళకు సానేబోయిన లక్ష్మమ్మ (53) పుట్టుకతో పోలియో వ్యాధితో నడవలేని స్థితిలో ఉంది. అమ్మ ఫౌండేషన్ సేవాసంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలను కొమరోలు మండలం మాజీ ఎంపీటీసీ ముత్తుముల సంజీవరెడ్డి సోషల్ మీడియాలో చూసి ఈమె పరిస్థితిని అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకువచ్చారు. ఆమెకు వికలాంగత్వం 90 శాతం ఉన్నపటికీ వైసిపి ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయ సహకారాలు అందలేదు. గత టిడిపి ప్రభుత్వంలో ఈమెకు ఫించన్ వచ్చేది. వైసీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక ఫించన్ తొలగించారన్నారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వికలాంగుల ఫించన్ మంజూరయ్యేలా కృషి చేస్తానని బోనేనిహామీ ఇచ్చారు. గురువారం వికలాంగురాలు నివసించే గ్రామానికి వెళ్లి అమ్మ ఫౌండేషన్ సేవా సంస్థ టీం సభ్యుల సహకారంతో బోనేని వెంకటేశ్వర్లు ట్రైసైకిల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన అమ్మ ఫౌండేషన్ సేవాసంస్థ టీం సభ్యులందరికీ బాధితురాలు, గ్రామస్తులు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ సేవాసంస్థ సెక్రటరీ పందనబోయిన భూపాల్, సభ్యులు, గొడి ఓబుల్ రెడ్డి, బిజ్జాల తిరుమలరెడ్డి, ఎల్లారెడ్డి, బాలిరెడ్డి, రాజారెడ్డి, పాండు, నాగేశ్వరరెడ్డి, లక్ష్మి రంగారెడ్డి, ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ ముత్తుమ్మల సంజీవరెడ్డి ః పాల్గొన్నారు.

7న దాచూరి మెడికల్ క్యాంపు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రతి రెండు నెలలకు ఒకసారి నిర్వహించే దాచూరి రామిరెడ్డి విజ్ఞాన కేంద్రం వారి రెగ్యులర్ మెడికల్ క్యాంపు ఈ నెల ఏడున ఉదయం ఐదు గంటల నుంచి మధ్యాహ్నం వరకు నిర్వహించనున్నట్లు మెడికల్ క్యాంపు కన్వీనర్ మాదాల వెంకటరావు తెలిపారు. స్థానిక నెల్లూరు బస్టాండ్ దగ్గర డి.ఆర్.ఆర్.యం. మున్సిపల్ హైస్కూల్లో ఈ క్యాంపు జరుగుతుందని తెలిపారు. బిపి, షుగర్, ఫిట్స్, పక్షవాతం రోగులకు గత 9 సంవత్సరాలుగా ఈ మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నామన్నారు.

పార్లమెంట్ హౌస్ కమిటీ సభ్యులుగా 'మాగుంట'

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పార్లమెంట్ హౌస్ కమిటీ సభ్యులుగా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి నియమితులయ్యారు. హౌస్ కమిటీ సభ్యులుగా మాగుంట శ్రీనివాసులురెడ్డిని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నియమించారు. పార్లమెంట్‌లో వివిధ విషయాలపై జరిగే చర్చలు, ఇతర కార్యక్రమాలలో హౌస్ కమిటీ సభ్యునిగా ఎంపీ మాగుంట పర్యవేక్షించనున్నారు.

వైపాలెం ఎస్ఐ సస్పెన్షన్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఎస్ఐ సుదర్శన్ (ఫైల్)

అవినీతి ఆరోపణల నేపథ్యంలో యర్రగొండపాలెం ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న సుదర్శన్ శుక్రవారం సస్పెండ్ చేశారు. ఎన్నికలకు ముందు త్రిపురాంతకంతో విధులు నిర్వహిస్తున్న సుదర్శన్ ఎన్నికల బదిలీల్లో భాగంగా యర్రగొండపాలెం ఎస్సైగా వచ్చారు. కాగా ఎన్నికల సమయంలో ఖర్చులు ఎక్కువయ్యాయి. ప్రభుత్వం నుంచి నిధులు రాలేదు. తన సొంత జేబు నుంచి ఖర్చు చేశానని, అందుకు మీరందరూ తనకు సహకరించి ఒక్కో సంఘం తరుపున రూ.20 వేలు అయినా ఇవ్వాలంటూ యర్రగొండపాలెం పట్టణంలోని వివిధ వర్తక వాణిజ్య సంఘాలకు హుకుం జారీ చేశారు. కొందరు భయపడి ముట్టజెప్పగా మరికొందరు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. స్టేషన్‌కు వచ్చే వివిధ రకాల బాధితుల నుంచి సైతం భారీగానే డబ్బులు వసూలు చేసినట్లు విమర్శలున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ డాక్టర్ సుమిత్ గరుడ్ ఆదేశాల మేరకు మార్కాపురం డిఎస్పీ బాలసుందరరావు యర్రగొండపాలెంలో విచారించి.. నివేదికను ఉన్నతాధికారులకు పంపారు. దీంతో ఉన్నతాధికారులు ఎస్సై సుదర్శన్‌ను సస్పెండ్ చేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

33/11 పోల్ సెంటర్ సబ్ స్టేషన్ పరిధిలో నిర్వహణ మరియు మరమ్మతులు కారణం వల్ల శనివారం ఉదయం 8 గంటల నుండి 12.00 గంటల వరకు విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుందని డిఇఇ జి.వినయ్‌కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జడ్పీ కాలనీ, శివప్రసాద్‌కాలనీ, మంగమూరు డొంక, గాంధీ నగర్, మర్రిచెట్టు కాలనీ, ప్రగతి నగర్ మరియు ఒపిఎస్ స్కూల్ ఏరియాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని పేర్కొన్నారు.

తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి

- ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా
- కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా వెల్లడి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మాట్లాడుతున్న కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

తాగునీటి సరఫరాలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్‌అన్సారియా అధికారులను ఆదేశించారు. శుక్రవారం ప్రకాశం భవనంలోని తన ఛాంబర్‌లో ఒంగోలు కార్పొరేషన్‌తో సహా అన్ని మున్సిపాలిటీలు, నగర పంచాయతీల కమిషనర్లతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయా మున్సిపాలిటీలలో ఉన్న ఇళ్లు, సరఫరాకు ఉన్న డిమాండ్, ప్రస్తుతం సరఫరా చేస్తున్న పరిమాణం, అందుబాటులో ఉన్న నీటివనరులు, తాగునీటి సరఫరాకు కొత్త పథకాలు– ప్రతిపాదనలు, ట్యాంకుల ద్వారా సరఫరా తదితర అంశాలపై ఆమె సమీక్షించారు. ఒంగోలు కమిషనర్ జస్వంతరావు మాట్లాడుతూ రెండు నెలలకు పరిపడా నీరు ప్రస్తుతం అందుబాటులో ఉందన్నారు. రామతీర్థం నుంచి స్థానిక చెరువులకు నీటిని తరలిచి నిల్వ చేశామన్నారు. కొత్తగా కార్పొరేషన్ లో విలీనమైన 37 గ్రామాలకు 35 ట్యాంకర్ల ద్వారా రోజుకు 250 ట్రిప్పుల వరకు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయమై కలెక్టర్ స్పందిస్తూ ఇతర మున్సిపాలిటీలలో కూడా తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పాలన, ఆర్థికపరమైన అంశాలు ఏమైనా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని ఆమె తెలిపారు. సమావేశంలో ఒంగోలు కార్పొరేషన్ కమిషనర్, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల కమిషనర్లు పాల్గొన్నారు.

అధికారులు, ఉద్యోగులు క్రమశిక్షణతో మెలగాలి..

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

కార్యాలయాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటమురళి

ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులంతా క్రమశిక్షణతో మెలగాలని కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంకట మురళి కలెక్టరేట్ భవనంలోని కార్యాలయాలన్నీ శుక్రవారం తనిఖీ చేశారు. కలెక్టరేట్ భవన సముదాయంలో ఆయన కలియ తిరిగారు. ఉద్యోగులు చిత్తశుద్ధితో ఇష్టంగా పనిచేసినప్పుడే మంచి ఫలితాలు లభిస్తాయని కలెక్టర్ చెప్పారు. కలెక్టరేట్ లోని వివిధ సెక్షన్స్ పని తీరు పరిశీలించారు. ఆయా విభాగాల పర్యవేక్షకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్ ఐ సి సెంటర్, ఆర్ డి ఓ కార్యాలయం, ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశ మందిరం, వీడియో కాన్ఫరెన్స్ హాల్, సిపిఓ, ల్యాండ్ అండ్ రికార్డ్స్, పౌర సరఫరాల శాఖ, పౌర సరఫరాల సంస్థ, గ్రామ వార్డు సచివాలయాల కోఆర్డినేషన్ విభాగాలను ఆయన పరిశీలించారు. కార్యాలయాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆయన వెంట జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, బాపట్ల ఆర్డీఓ జి రవీందర్ తదితరులు ఉన్నారు.

పెండింగ్ ఛార్జీలు విడుదల చేయండి

మంత్రి డిబివి స్వామికి ఎస్ఎఫ్ఐ వినతి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మంత్రికి అర్జీ అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నేతలు

గత 9 నెలలుగా పెండింగ్‌లో ఉన్న మెస్, కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేసేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, వయో వృద్ధులు, వికలాంగుల శాఖ, సచివాలయాలలు, వాలంటీర్ల శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామిని ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు. టంగుటూరు మండలం, తూర్పునాయుడుపాలెంలోని మంత్రి స్వగృహంలో మంత్రి స్వామిని కలసిన వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.వినోద్ మాట్లాడుతూ 9 నెలలుగా హాస్టళ్లకు ఇచ్చే మెస్ ఛార్జీలు పెండింగ్‌లో ఉన్నాయని, దీంతో హాస్టళ్ల అప్పుల సంక్షోభంలో కూరుకుపోయాయన్నారు. వీటిని తక్షణమే విడుదల చేసి ఉపశమనం కల్పించాలని కోరారు. కాస్మోటిక్ ఛార్జీలు కూడా 3 నెలల నుండి పెండింగ్‌లో ఉన్నాయన్నారు. హాస్టళ్లకు ట్యూటర్లు లేని కారణంగా 10వ తరగతి విద్యార్థులు సైతం రాత్రి వేళల్లో బయటికి ట్యూషన్ కు వెళ్లాల్సి వస్తుందన్నారు. హాస్టల్స్‌లో శాశ్వత ట్యూటర్లను ఏర్పాటు చేయాలని కోరారు. గతంలో నిర్ణయించిన మెనూకు రేట్లను సక్రమంగా నిర్ణయించని కారణంగా వాటి అమలులో సమస్యలు వస్తున్నాయని, మెనూ అమలుకు నిర్ణయించిన ఛార్జీలకు వ్యత్యాసం ఉందన్నారు. హాస్టళ్లకు సరిపడా వర్కర్లు లేక ఇబ్బంది పడుతున్నారని, ప్రతి హాస్టల్‌కు ముగ్గురు వర్కర్లను నియమించారని తెలిపారు. స్పందించిన మంత్రి మాట్లాడుతూ సమస్యలను పరిశీలించి పరిష్కారం చేస్తానని, రాష్ట్ర వ్యాప్తంగా హాస్టళ్ళ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అన్ని సమస్యలను తన దృష్టికి తీసుకు రావాలని తప్పకుండా పరిష్కారానికి ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో ఒంగోలు నగర కార్యదర్శి బి.వీరాస్వామి ఉన్నారు.

నేడు ఉచితంగా యాంటీ రేబీస్ టీకాలు

అన్ని పశువైద్యశాలల్లో కుక్కలకు వేసేందుకు ఏర్పాట్లు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

డాక్టర్ హనుమంతరావు

జూనోటిక్ వ్యాధుల గురించి, జూనోటిక్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలను అప్రమత్తం చేయడమే జూనోసిస్ డే ప్రధాన ఉద్దేశం అని జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి డాక్టర్ మద్దు హనుమంతరావు తెలిపారు. ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా జులై 6 వ తేదీన పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా కుక్కలకు ఉచితంగా యాంటీ రేబీస్ టీకాలు వేయనున్నామన్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని పశువైద్యశాలల్లో ఉచితంగా టీకాలు వేయడానికి ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. ఇందుకోసం జిల్లా వ్యాప్తంగా 17,970 యాంటీ రేబీస్ టీకాలు సిద్ధం చేశామని స్పష్టం చేశారు. మరిన్ని వివరాలకు దగ్గర్లోని పశువైద్యశాలలో గానీ, రైతు సేవా కేంద్రంలో గానీ సంప్రదించాలని పెంపుడు కుక్కల యజమానులకు, రైతులకు, ప్రజలకు సూచించారు. పశు పక్ష్యాదుల నుండి మనుషులకు సంక్రమించే జూనోటిక్ వ్యాధుల ఆధారంగా ప్రముఖ శాస్త్రవేత్త లూయిస్ పాశ్చర్ పిచ్చికుక్కకాటు బారిన పడిన ఒక బాలుడికి టీకా మందు ఇచ్చి బతికించిన రోజు ఇదే కావడం వల్ల జూలై 6న ప్రపంచవ్యాప్తంగా జూనోసిస్ దినోత్సవంగా జరుపుకుంటామని వివరించారు. సుమారు 180 రకాలకు పైబడిన వ్యాధులు పశుపక్ష్యాదుల నుండి మనుషులకు సంక్రమిస్తాయని పేర్కొన్నారు. ఈ జూనోటిక్ వ్యాధుల గురించి ప్రజలను అప్రమత్తం చేసి, జూనోటిక్ వ్యాధుల బారిన పడకుండా చేయడమే ప్రపంచ జూనోసిస్ దినోత్సవం ప్రధాన ఉద్దేశ్యమని ఆయన తెలిపారు. పశు పక్ష్యాదులతో మెలిగే పశువైద్యులు, రైతులు, వధశాల కార్మికులకు మరియు పెంపుడు జంతువులతో సన్నిహితంగా ఉండే వారికి ఎక్కువగా ఈ వ్యాధులు సంక్రమిస్తాయన్నారు. ప్రధానంగా వీరికి రేబిస్, ఆంత్రాక్స్, బ్రుసుల్లోసిస్, క్షయ మొదలైన వ్యాధులు వచ్చే అవకాశముందన్నారు. ఇందులో రేబిస్ చాలా ప్రమాదకరమైన, ప్రాణాంతకమైన వ్యాధి అని తెలిపారు. జూనోసిస్ దినోత్సవం సందర్భంగా ప్రజలకు పశుసంవర్ధక శాఖ సిబ్బంది అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. పెంపుడు కుక్కల యజమానులకు, రైతులు మరియు ప్రజలు జూనోటిక్ వ్యాధులపై అవగాహన పెంచుకొని, తగిన నివారణ చర్యలు తీసుకోవాలని డాక్టర్ హనుమంతరావు కోరారు.

సిల్వన్‌రాజును సత్కరిస్తున్న మాదాసి వెంకయ్య

'సిల్వన్‌రాజు'కు సత్కారం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఇటీవల రిటైర్డ్ అయిన ఇన్కమ్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్, ఐఆర్ఎస్ కె.సిల్వన్‌రాజును గ్రామ పెద్దలు పీడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య సన్మానించారు. ఆయన మాట్లాడుతూ ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్లో 33 సంవత్సరాలు పాటు అనేక హెూదాల్లో ఉద్యోగ నిర్వహణ చేసి.. మంచి పేరు సాధించారని తెలిపారు. ఉద్యోగ బాధ్యతలే కాకుండా సామాజిక సేవలో కూడా ఆయన ముందుండి గత 20 సంవత్సరాలుగా ఆశాలతా ఫౌండేషన్ స్థాపించి పేద విద్యార్థులకు తోడ్పాటు అందించారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్.హరిబాబు, రావూరి ప్రవీణ్, పూనాటి వెంకటేశ్వర్లు, ముదివర్తి రాఘవయ్య, మక్కిన శేషయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.